19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 30 నవంబరు 2025
పేజీలు 8



## త్వరలో ఒంగోలు పాల డెయిరీని
# పునఃప్రారంభిస్తాం

**పశు పోషకులకు అండగా కూటమి ప్రభుత్వం**


**కొప్పోలులో ఉచిత పశువైద్య శిబిరం, రాయితీపై దాణా పంపిణీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పశు పోషకులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం నగర పరిధిలోని కొప్పోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరం, రాయితీపై దాణా పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ పశు సంపదపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. పశు పోషకుల కోసం కూటమి ప్రభుత్వం మిగతా 8లో

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాల కల్పన
- కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్వరలో 'అన్నా క్యాంటీన్లు' ప్రారంభిస్తాం
- స్వయం సహాయక మహిళలకు మెగా చెక్కును అందజేసిన మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ రాజాబాబు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శనివారం సింగరాయకొండ కాకతీయ కన్వెన్షన్ హాల్లో డిఆర్‌డిఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణమేళా, యూనిట్ల




పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ప్రారంభించారని చెప్పారు. మహిళలు ఆత్మ విశ్వాసంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి అన్నిరకాల చర్యలు తీసుకున్నారని చెప్పారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తల్లికి వందనం, మత్స్యకార భరోసా అమలు చేశామని చెప్పారు. అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అమలు చేస్తామని చెప్పారు. కొండేపి నియోజక వర్గంలో రూ.105 కోట్ల మేర డిఆర్డిఏ వెలుగు ద్వారా మహిళలకు రుణాలు అందించడం జరిగిందని చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరి కూడా గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. కొండేపి నియోజక వర్గంలో 45 కోట్ల రూపాయలతో ఆర్అండ్‌బి రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. త్వరలో పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని మిగతా 6లో

## మాట ఇచ్చాం
# నిలబెట్టుకున్నాం

- కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు కృతజ్ఞతలు
- సీఎం చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం
- ఇకనైనా గుణపాఠం నేర్చుకోవాలని వైసీపీ నేతలకు చురకలు
- అంకమ్మతల్లి గుడి ఆచార వ్యవహారాలకు భంగం వాటిల్లలేదు
- సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా, కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతూ 2022 ఏప్రిల్‌లో జీవో విడుదల చేసింది. రామాయపట్నం పోర్టు, దాని అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వ సొమ్మును దోచుకుందామనే ఆలోచనతోనే గత వైసిపి ప్రభుత్వం, కందుకూరు ప్రజలకు అన్యాయం చేసింది అన్నారు. 50 కిలోమీటర్ల దూరంలోని మిగతా 6లో



# రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: కందుల

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లిలో రైతన్న మీకోసం తర్లుపాడుమండల వ్యవసాయ శాఖ ఏఓ జ్యోష్ణ దేవి అధ్యక్షతన నిర్వహించారు, రైతుల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రైతుల అభివృద్ధి, ఆర్థిక బలోపేతం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో అయన పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. చెన్నారెడ్డిపల్లిలో 57,57,000 విలువ గల అన్నదాత సుఖీభవ రెండో విడత రైతులకు అందించారని తెలిపారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందస్తు ప్రణాళికలతో నష్టాన్ని తగ్గించగలిగామని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిపథకం ద్వారా మామిడి, నిమ్మ, బత్తాయి వంటి పండ్ల పెంపకాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహంఅందిస్తోంది. సాంకేతికత, వ్యవసాయ విధానాలు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ దిగుబడి పెంచేలా రైతులకు పనిముట్లపై సబ్సిడీ అందిస్తారని ఓసీలకు, బీసీలకు70శాతం ఎస్సీ, ఎస్టీలకు 90రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో రైతులకు అనేక మేలు చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం మిగతా 6లో

# కాలువల ఆధునీకరణకు ముందస్తు ప్రతిపాదనలు

- 70 పనులకు రూ.6.50 కోట్లతో అంచనాలు
- నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ చక్రపాణి

పర్చూరు, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు చివరి భూములకు సాగునీరు అందించి రైతులకు భరోసానివ్వాలన్న లక్ష్యంతో కాలువల ఆధునీకరణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ చక్రపాణి, డీఈ స్వామినాయక్ వెల్లడించారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంప్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, నీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి




అంతరాయం లేకుండా నీటి సరఫరా కొనసాగేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రతి చేనుకు నీరు అందించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. కాలువల నిర్వహణ, నీటి పారుదల వ్యవస్థ బలోపేతానికి మిగతా 6లో

# ధాన్యం బస్తాలు కొనుగోలు చేసి రైతుకు అండగా ఉంటాం: మంత్రి నాదెండ్ల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ధాన్యం కొనుగోలు చేసి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని నడింపల్లి గ్రామం,రైతు సేవ కేంద్రం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ లు పరిశీలించి రైతుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు లో రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ఉండి కొనుగోలులో ఒక చరిత్ర సృష్టిస్తుంది. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయాలి. ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసాము అని ఆయన అన్నారు. ఇప్పటివరకు2300 కోట్లు రైతుల కు ఖాతాకు డబ్బులు జమయ్యాయి. రైతు ధాన్యం అమ్మిన 24 గంటలలోనే రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ అవుతున్నాయి అని ఆయన తెలిపారు. సంక్రాంతి, లేదా మార్చి వరకు ధాన్యం కొనుగోలు చేస్తాము. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, వ్యవసాయ శాఖ అధికారి ఫరూక్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, జనసేన పార్టీ మట్టి భాస్కరరావు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కే మూర్తి వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అనాథ పిల్లల విద్యకు రూ.35 వేలు సాయం

నగరం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన విద్యార్థుల విద్యను కొనసాగించేందుకు నెల్లూరుకు చెందిన మాస్ సంస్థ ప్రెసిడెంట్ తాళ్లూరి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ తాళ్లూరి కళ్యాణచక్రవర్తి, బాపట్ల జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఇన్‌చార్జి తుమ్మల శ్రీనివాసరావులు ఆర్థిక సాయమందించారు. శనివారం మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలులో విద్య నభ్యసిస్తున్న యక్షిత (4వ తరగతి), గగన (2వ తరగతి)ల విద్యకు 35 వేల రూపాయిల చెక్కును వారు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సజీవకు అందజేశారు. ఈదుపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు, ఆయన భార్య వెంకటమహాలక్ష్మి లిరువురు గత ఐదు నెలల క్రితం విష జ్వరం కారణంగా మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. వారి కుమార్తెలే ఈ యక్షిత, గగనలు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ సూనా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి మాజీ మండల అధ్యక్షులు మృతి పార్టీకి తీరని లోటు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాంబట్లపాలెం పంచాయతీ పరిధిలోని పగటి వారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు సత్తిరెడ్డి అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం ఆయన పార్దేవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు పిట్టు శ్రీనివాసు రెడ్డిని పరామర్శించారు. రేపల్లె మాజీ శాసనసభ్యులు ఎం. వెంకట సుబ్బయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి. కుమార్ స్వామి, మండల తాతాజీ, సీతారెడ్డి, సొంటి కోటయ్య మండల టిడిపి నాయకులు ఆయనకు నివాళులర్పించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరుప్రభుత్వ వైద్యశాలలో పర్చూరు రోట రీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్ పేషెంట్లకు శనివారం పండ్లు, బ్రెడ్ల ను పంపిణి చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులో వైద్య చికిత్సలు పొందుతు న్న పేషెంట్లకు బ్రెడ్ ,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో పేషెంట్లకు మెరుగైన వైద్య సేవాలను అందిస్తున్న డాక్టర్లను, నర్సులను, ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య శ్రీ దేవి , హెడ్ నర్స్, ఏఎంజి సుందరి. ఏ ఎంజి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు , సభ్యులు పాబోలు వెంకటేశ్వర్లు, కోడూరి రోటరీ సభ్యులు సుబ్రహ్మణ్య చారి, దూళ్లిపాళ్ళ సత్య నారా యణ, కొల్లా సుబ్బారావు, రోటరీ సభ్యులుఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ శివ శ్రీనివాస్‌ను కలిసిన నామన శివన్నారాయణ, విన్నకోట సురేష్



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణ శివ శ్రీనివాస్ (kK) ను మర్యాద పూర్వకంగా వారికి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల జనసేన పార్టీ అధ్యక్షులు నామన శివన్నారాయణ, విన్నకోట సురేష్

## కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం: జడ్పిటిసి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. మండల కేంద్రంలో ఒకటవ సచివాలయం పక్కనే వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ పథకాలు సమర్థవంతంగా వినియోగించుకుని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు మైదా నరేష్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సహకార సంఘాల బలోపేతనానికి అన్ని చర్యలు తీసుకుంటుందని గత ప్రభుత్వం పాలనలో సహకార సంఘాలను నిర్వర్యం చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడవకుండా పట్టాలు గోను సంచులు సిద్ధం చేశామన్నారు. సాధారణ రకం 17 తేమ శాతం ఉన్న ధాన్యం 100 కే, రూ2,369, 77 కేజీలు రూ 1,7 77, గ్రేడ్ ఏ రకం దాన్యం కే100 రూ 2,389 ,కే 77 రూ 1,782 ధర పొందవలసిందిగా ఆయన చెప్పారు. గోను సంచులు, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశం లో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస్, సెక్రటరీ మానం నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై హెచ్ ఓ డి డాక్టర్ కె వి ఎల్ ఎన్ ఆచార్యుల ప్రార్థనా శ్లోకంతో ప్రారంభమైంది కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుకు మేమంతా పాటుపడతామని మావంతు కృషి చేస్తామని ఉన్నార. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పారేపల్లి చంద్రశే ఖర్, డాక్టర్ జె ఎస్ రావు,R&D డాక్టర్ బి చంద్రమోహన్, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు, పివిఎన్ మల్లేశ్వరరావు, హెచ్ ఓ డి డాక్టర్ వి అరుణ, సిహెచ్ సుబ్రమణ్యం, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకాశంలో విలీనం పట్ల తెదేపా కౌన్సిలర్ల హర్షం



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో అద్దంకి విలీనం అద్దంకిని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో మొత్తం 18 అం శాలతో కూడిన అజెండాను రెవిన్యూ ఇన్ స్పెక్ట ర్ అర్జున్ రావు చదివి వినిపించారు. సమా వేశం ప్రారంభం లోనే కౌన్సిలర్ విజయలక్ష్మి చేసిన ప్రతిపాదన పట్ల తెదేపా క్యానిలర్లు చప్ప ట్లు సరుస్తూ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అభినందనలు తెలిపారు. అనంతరం ఆజెండా లోని మొత్తం 18 అంశాలను ఆమోదించినట్టు చైర్ పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించారు. ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడం విశేషం.

## నిజాంపట్నంలో రెండో నెంబర్ ప్రమాద హెచ్చరిక

నిజాంపట్నం, మేజర్ న్యూస్: దిత్వా తుఫాను ప్రభావం వల్ల నిజాంపట్నం హార్బర్ లోని రెండవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగుర వేసినట్లు పోర్టు కన్జర్వేటర్ నరసింహమూర్తి శనివారం తెలిపారు. ఈ తుఫాను శ్రీలంక తీరాలకు సమీపంలో ఏర్పడినట్లు ఆయన చెప్పారు. తుఫాను కారణంగా నిజాంపట్నం, కొత్తపాలెం, సముద్రంలో బోట్లు వేటకు వెళ్ళరాదని వేటకు వెళ్లిన బోట్లు ఉంటే ఓడుకు చేరుకోవాలని సమాచారం అందించినట్లు ఆయన తెలియజేశారు. అయితే తుఫాను హెచ్చరి సూచికలు ఎగురవేయ లేకపోవడం ప్రజలకు, మత్స్యకారులకు సమాచారం అందటం లేదని వారు కలత చెందుతున్నారు.



## కోతులను అరికట్టేందుకు బోనులు ఏర్పాటు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలు నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న మీదట కమీషనర్ జి.రఘునాధ రెడ్డి శనివారం కోతులను పట్టే వారిని పిలిపించవలసినదిగా ఆదేశించిన మీదట గడిచిన రెండు రోజుల నుండి వారు పట్టణం లో కోతులు అధికముగా సంచరించే విజయలక్ష్మి పురం తదితర ప్రాంతాలలో బోనులు ఏర్పాటు చేసి కోతులను పట్టడం జరుగుచున్నది .ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడాను కోతుల వలన ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.



## మున్సిపాల్ పార్క్ పనులకు శంకుస్థాపన

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 31 వ వార్డు పెయింటర్స్ కాలనీ మునిసిపల్ పార్కు ఆధునీకరణ పనులకు శనివారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలను అనుసరించి కమీషనర్ జి.రఘునాధ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమము నందు మునిసిపల్ ఇంజనీర్ యస్ .యస్. అర్. కృష్ణారెడ్డి ,అసిస్టెంట్ ఇంజ నీర్ ch.శ్రీనివాసరావు,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షలు శ్రీ.గొలపల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.



## టీచర్ల ఆటల పోటీలు ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలస్థాయి టీచర్స్ క్రికెట్ మరియు త్రోబాల్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. జడ్పి హైస్కూల్ యాజలిలో మహిళా టీచర్స్ త్రోబాల్,ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విద్యా శాఖాధికారులు మనోరంజని,విజయశ్రీ ,యాజలి హెచ్ ఎం సుగుణమణి, చింతాయపాలెం హెచ్ ఎం వేణుమాధవ్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో మండలం లోని వ్యాయామ ఉపాధ్యాయులు, 40 మంది టీచర్లు,సిఆర్‌పిఎస్‌లు పాల్గొన్నారని ఎంతో ఆహ్లాదకరంగా ఈ ఆటలను నిర్వహించడం జరిగిందని ఎం.మెస్సి తెలియచేశారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



## ఆకతాయిలకు డిఎస్పీ శ్రీనివాసరావు కౌన్సిలింగ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత కలిగిన వ్యక్తులకు శనివారం సాయంత్రం డి ఎస్ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి జీవనాధారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబపై కూడా ఉంటుందని, ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుండి బయటపడాలని, సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించినారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు, ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తి చేయబడతాయని సూచించారు. డీఎస్పీ వెంట టౌన్ ఎస్సైలు సాంబశివయ్య, ఫిరోజ్, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి పనుల ప్రణాళికలపై గ్రామసభ






సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2026-27కు సంబంధించి మండలకేంద్రమైన సిఎస్‌పురం పంచాయతీలో చేపట్టవల సిన పనుల ప్రణాళికలపై శనివారం పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు పంచాయతీ పరిధిలో చేపట్టనున్న పనులకు మ్యాప్ ద్వారా వివరించారు. అనంతరం సమావేశం నిర్వహించి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి గుర్తించవలసిన పనుల గురించి అదే విధంగా పంచాయతీ అభివృద్ధి పనుల గురించి సమావేశంలో చర్చించి చేపట్టవలసిన పనులను ఆమోదించారు. ఈ సమావేశంలో యంపీడిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుబ్బారావు, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నర సయ్య,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వరికోత సమయంలో రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని బోగోలు, మొహిద్దిన్‌పురం గ్రామాలలో శనివారం తహసిల్దార్ నాగార్జున రెడ్డి, వ్యవసాయ అధికారి శివగంగ ప్రసాద్ పర్యటించి వరి కోత సమయంలో ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. డిసెంబర్ 5వ తేది వరకు ఎటువంటి కోతలు చేపట్టకూడదని తెలియజేశారు. ఇప్పటికే వరి కోతలు జరిగి కల్లాలలో ఉన్న ధాన్యం సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లాలని తెలియజేశారు. దిత్వ సైక్లోన్ ప్రకాశం జిల్లాకు ఉన్నందువలన రైతులు అప్రమత్తంగా ఉండి ఏదైనా పంట నష్టం వాటిల్ల ఉన్నచో వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని రైతుల కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ఓ, వీఐఏ, రైతులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల్లో కనిగిరి ఆర్డీఓ తనిఖీలు

పొదిలి,మేజర్‌న్యూస్: పట్టణంలోని రైస్ మిల్లులను కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గూడౌన్లో నిల్వ ఉన్న వడ్లు, బియ్యం నిలువలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిటి తాసిల్దార్ షాహిదా, ఇన్ఫోసిమెంట్ డిటిడేవిడ్, ఎఫ్ఐ హరి,వీఆర్వోలు పాల్గొన్నారు.



## పంటల కీటకాలపై శిక్షణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రావె కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల కీటక నియంత్రణపై శిక్షణా కార్యక్రమాన్ని ముండ్లమూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.భరత్, పి.అర్జున్, ఎస్‌కె బాజీ, అప్రమేయ, అనుపమ్ రాయ్ అనే ఐదుగురు విద్యార్థులు సమన్వయం చేశారు. శిక్షణా కార్యక్రమానికి కృష్ణా జిల్లా కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేశ్, సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ టి.వి.రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వరి, మిరప, మక్కజొన్న వంటి ప్రధాన పంటలను దెబ్బతీసే కీటకాలు - యెల్లో స్టెమ్ బోరర్, బ్రౌన్ ప్లాంట్ హాపర్, మిర్చిబిత్రిప్స్‌బి, ఫాల్ ఆర్మీ వోరం తదితర పురుగుల జీవచక్రం, దాడి లక్షణాలు, శాస్త్రీయ నియంత్రణ పద్ధతుల గురించి విశదంగా వివరించారు. పంటల్లో కీటకాల వల్ల కలిగే నష్టం తగ్గించడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఈ కార్యక్రమాన్ని కేవీకే నిపుణులతో పాటు గ్రామస్తులు కూడా అభినందించారు.

## ఇలపావులూరు స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలో డిపిఓ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఇలపావులూరు గ్రామపంచాయతీలో స్వామిత్వా ఫేస్-II ప్రత్యేక గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న 636 పీపీఎంలలో, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సమక్షంలో 33 పీపీఎంలు చదివి వినిపించడం జరిగింది. మిగతా పీపీఎం ల కొలతలు ఎంపీడీవో వారి ఆధ్వర్యంలో గ్రామసభలో కొనసాగుతున్నాయి. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పీపీఎంల అభ్యంతరాలను అనెక్సుర్-IIIలో, అనుకూలతను అనెక్సుర్ -II రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక గ్రామసభకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు, రిజిస్టర్లు తప్పనిసరిగా భద్రపరచాలి అని తెలియజేశారు. ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీవో కె రాఘవేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో కె .శ్రీధర్ రావు, సర్పంచ్ పులి రమణమ్మ, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు స్కూల్ గేమ్స్ నిర్వహణ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల స్థాయిలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓలు వి కోటేశ్వరరావు దినేష్ కుమారులు తెలిపారు. పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్‌మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పోటీ లలో విజేతలకు డిసెంబర్ 13న జరుగు డివి జన్ స్థాయి ఆటలపోటీలకు ఎంపికచేసినట్లు వారు తెలిపారు.



## ఉపాధ్యాయులకు క్రీడల పోటీలు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహించే ఆటల పోటీలు మండల స్థాయిలో దర్శిలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహిళా ఉపాధ్యాయులకు జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో త్రో బాల్ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు కే.మాలకొండయ్య, బి.రమాదేవి ప్రారంభించారు. మండల, రెవిన్యూ డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలు ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక, శారీరక ప్రశాంతత కొరకు, క్రీడలను ప్రోత్సహించుటకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్రవంతి, అనసూయ, అరుణ, భ్రమరాంబ పాల్గొన్నారు.

## 108 వాహనంలో కవలల జననం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంనకు చెందిన పి.తిరుపతమ్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారమివ్వగా సమాచారం. అందున్న దరిని 108 సిబ్బంది వెంకటరెడ్డి, గౌస్ బాషా సంఘటనా స్థలానికి చేరుకొని దరికి ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన అనంతరం అక్కడి వైద్యులు తిరుపతమ్మకు కవల పిల్లలు గర్భంలో ఉండటం, రక్తహీనత కల్లి ఉండటంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలను రిఫర్ చేశారు. మరలా 108 వాహనంలో ఒంగోలు వెళ్తుండగా మార్గ మధ్యలో నొప్పులు అధికం అవ్వడం వలన వెల్లంపల్లి సమీపంలో వాహనమును ప్రక్కగా ఆపి 15 - 20 నిమిషాల వ్యవధిలో ఇద్దరు కవల పిల్లలు 108 వాహనంలోనే జన్మించడం జరిగింది. ఇద్దరిని 108 సిబ్బంది, ఈఎంటి గౌస్ బాషా, పైలట్ వెంకటరెడ్డి, మహేష్ అభినందించారు.

## ప్రజా ఆరోగ్యానికి చంద్రబాబు పెద్దపీట



ముండ్లమూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రజా ఆరోగ్యానికి లక్షల కోట్లు చంద్రబాబు ఖర్చు చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని తమ్మలూరు గ్రామానికి చెందిన దాసరి జాన్ ప్రభాకర్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరగా వారి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,00,000 రూపాయలుఎల్. ఓసిను వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న టిడిపి నాయకులు శ్రీనివాస్




ముండ్లమూరు, మేజర్ న్యూస్: గ్రామంలోని ప్రజలకు ఏ సమస్య ఉన్న తలలో నాలుకల వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాడు టిడిపి యువ నాయకులు దిరిశల శ్రీనివాసరావు. మండలంలోని వేములకొండ గ్రామంలో ప్రజలకు ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఆ గ్రామానికి చెందిన వరగాని గురవయ్య ఇటీవల మృతి చెందాడు శ్రీనివాసరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా ఆ గ్రామానికి చెందిన దాట్ల అంగీయ అంజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆ కుటుంబానికి కూడా 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు అంగీయ చనిపోయిన 14 రోజుల్లోనే ఆయన కుమారుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి కూడా 10,000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. టిడిపి యువ నాయకులు శ్రీనివాసరావు సేవా నిరతని గ్రామస్తులు అభినందిస్తున్నారు.



## జడ్పీహెచ్ స్కూలు విద్యార్థికి లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న కే. సాయి చరణ్ పాల్గొని లాంగ్ జంప్ లో మొదటి స్థానం సాధించాడు. సాయి చరణ్ కి జిల్లా అధికారులు ప్రశంస పత్రాలను అందజేశారు. దీనికి సహకారం అందించిన మండల విద్యాశాఖ అధికారులు ఆర్ .శోభాచంద్,జి.శేషగోపాలం మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శివన్నారాయణ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వంశీ, ప్రత్యేక ఉపాధ్యాయులు ఉమా మహేష్, విజయ కుమారి, కల్పన, తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## రైతుల ఇంట వెలుగులు నింపుతాం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: రైతు ఇల్లు వెలిగే వరకు నా సేవ ఆగదు అన్నదాత నవ్వే వరకూ నా ప్రయాణం కొనసాగుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం శనివారం మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద లబ్ధిదారులను ఒక్కొక్కరిగా ఇంటింటికీ కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. పథకాలు పుస్తకాలలో ఉండటానికి కావు రైతు చేతుల్లోకి చేరాలి. టిడిపి ప్రభుత్వం విడుదల చేసిన ప్రతి రూపాయి నేరుగా రైతు పంటపొలం వరకూ చేరేలా నేను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, వ్యవసాయ శాఖ ఏడిఏ షేక్ జెన్‌లుబ్దీన్, తాహసిల్దార్ ఉషా,గడ్డం బాలసుబ్బయ్య, ఏనుగంటి నాగేంద్ర బాబు, మూలె సత్తిరెడ్డి, కరణం తిరుపతయ్య,పల్లా మల్లికార్జున, పువ్వాడి నాగరాజు, వెన్నపూస బాలక్రిష్ణారెడ్డి, పులి ప్రతాప్ రెడ్డి, కసిరెడ్డి హనుమారెడ్డి, మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ఎమ్మెల్యే కందుల ఆగ్రహం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక శివాలయం వీధి గుడి దగ్గర పారిశుద్ధ్య లోపం, మురుగునీటి నిల్వపై మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం చెన్నారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమానికి వె ళ్తున్న మార్గంలో తర్లుపాడు మండల కేంద్రం చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో నెలకొన్న అధ్వాన పరిస్థితులను గమనించి ఆయన అధికారులపై మండిపడ్డారు. తర్లుపాడు శివాలయం వద్ద మురుగునీరు జేసీబీతో పరిష్కారానికి ఆదేశం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు, మండల కేంద్రంలోని శివాలయం వద్ద సీసీ రోడ్డుపై అధ్వానంగా నిలిచి ఉన్న మురుగునీరును చూసి ఆగిపోయారు. మురుగునీరు పోయేందుకు సరైన దారి లేకపోవడం, ఆ నీరు రోడ్డుపై నిలిచి దుర్వాసన వెదజల్లడం గమనించిన ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా నీరు నిలబడి ఉండటం వల్ల దోమలు పెరిగి,ప్రజలుమరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడతారని, ఆసుపత్రి పాలయ్యే ఆవశ్యకత ఉందని ఆయన హెచ్చరించారు. నిలిచిననీరు వెంటనే వెళ్ళేందుకు ప్రత్యామ్నాయంగా జేసీబీద్వారా దారి ఏర్పాటు చేయాలని తక్షణ ఆదేశాలు జారీ చేశారు. తర్లుపాడు మండలంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, తక్షణమే నీరు నిలబడకుండా, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి.ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, పారిశుద్ధ్య లోపాన్ని సరిదిద్ది ప్రజల ఆరోగ్యానికి హాని కలగకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు కదలాలని ఆయన స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన టిడిపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ప్రకటనతో గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నారు. శనివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మార్కాపురం జిల్లా సాధనలో ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఎంతో కృషి చేశారని వెనుకబడిన గిద్దలూరును అభివృద్ధి చేయటమే ఎమ్మెల్యే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనా చెన్నకేశవులు, కంభం జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లె శ్రీనివాసులు, కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఆన్ లైన్ నమోదుపై ఆరా తీశారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారాలపై సమీక్షించారు. టోల్ ఫ్రీ నెంబర్, కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ పనితీరుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ధాన్యం సేకరణ ప్రక్రియపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రైతులకు అవసరమైన గోనె సంచులు అందించే బాధ్యత పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పై ఉందన్నారు. రైస్ మిల్లర్ల యజమానుల బ్యాంకుల పూచీకతను పౌరసరఫరాల శాఖ అధికారి చూసుకోవాలన్నారు. భారీ వర్షాలు ఉన్నందున ధాన్యం పంట కోయవద్దని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పంట కోత జరిగితే తక్షణమే రైతు సేవ కేంద్రాలలో ధాన్యం సేకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డీఎస్ఓ జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవలో ఎమ్మెల్యే

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం రైతన్న మీకోసం%-%అన్నదాత సుఖీభవ' ఇంటింటికి ప్రచారంకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామంలోని అన్ని కాలనీల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ,ప్రజలకు,ప్రత్యేకంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని,ప్రతి అర్హత రైతు కుటుంబానికి పథకాల ప్రయోజనాలు చేరేలా ఈ ప్రచారం చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆనంద బాబు తెలిపారు. రైతుల ఆర్థిక భద్రతకు నేరుగా మద్దతు వ్యవసాయ వ్యయం తగ్గింపుకు తోడ్పాటు పంట ఆధారితంగా రైతు కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వంకల్పిం చమన్నారు. వ్యవసాయ భూమి కలిగి ఉన్న రైతు కుటుంబాలు ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ పరిమితులు, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా రైతుల వివరాలను సేకరించడంతో పాటు, కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న లాభాలు,సబ్సిడీలు,ఆర్థిక మద్దతు గురించి ప్రజలకు వివరించారు.అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడత రూ 7,000, రెండో విడత రూ 7,000లు, మొత్తం రూ 14,000 లులర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడింది. వేమూరు నియోజకవర్గంలోని ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తూ, అన్నదాత సుఖీభవం' లక్ష్యాన్ని సాధించే దిశగా పథకం వేగంగా అమలవు తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోయార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, పరుచూరి రమేష్,నూతక్కి దినకర బాబు,వాకా శేషుబాబు,భట్టిప్రోలు మండలానికి చెందిన రైతులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,స్థానిక నాయకు లు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 'రైతన్న మీకోసం'లో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి అభివృద్ధికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తున్నారని రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి చైర్మన్ పొడపాటి తేజస్విని అన్నారు. మండలంలోని సింగన్న పాలెం గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్టర్ లక్ష్మీ పేరు మారుమోగుతుందని ఏ సమస్య ఉన్న నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆమె అన్నారు. గెలిచిన ఎమ్మెల్యే అడ్రస్ లేకపోయినా ప్రజల కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ తనకు ఎంతో ఇష్టమైన వైద్య వృత్తిని వదిలి దర్శి నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ లక్ష్మీ అంకితం అయ్యారన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులను రైతుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేశారని డాక్టర్ లక్ష్మి అన్నారు.రైతును రాజు చేయడానికి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు దరిశి తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను మారెళ్ళ వెంకటేశ్వర్లు పుల్లలచెరువు చిన్న మేడగం వెంకటేష్ రెడ్డి , మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను శింగన్నపాలెం గ్రామ టిడిపి నాయకులు, వ్యవసాయశాఖ ఏడీ ఈ.బాలాజీ నాయక్, ఏవో తిరుమల రావు రైతులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, అధికారులు, పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం



కొమరోలు, మేజర్‌న్యూస్: రైతును రాజును చేయాలన్న ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తూ అందుకోసం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఐదు ప్రధానమైన విధి విధానాలతో ముందుకు పోతుందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం మండలం పరిధిలోని రాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ అధికారి రాజశ్రీ అధ్యక్షత వహించారు. కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు, భరోసాలు అందించారు.రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో 5 ప్రధాన విధానాలపై రైతులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ – సాగుకు సాంకేతికతను చేరవేయడం,ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సాహం, భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ, జీవన, నానో ఎరువుల వైపు మార్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబులా రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఉద్యాన వన శాఖ అధికారి శ్వేత, పశు సంవర్ధక శాఖ అధికారులు, పార్టీ నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దర్శి శివంగి గొట్టిపాటి లక్ష్మి

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: చైర్మన్ తేజస్విని



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు కృషి చేయాలని ప్రతి కార్యకర్తలకు అండగా లోకేష్ ఉన్నారని రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్మన్ పొడపాటి తేజస్విని అన్నారు. మండలంలోని చింతలపూడిలో టిడిపి కార్యకర్తలతో తేజస్విని సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలు లేనని ఆమె అన్నారు. గ్రామంలోని వార్డు బూత్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తేజస్విని కోరారు. గ్రామంలోని టిడిపి గతులపై ఆరా తీశారు. పార్టీ మరింత బలపడటానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తల పరిష్కరించాలని ఆమె కోరారు. ఏ సమస్య అయినా ఎంతటి సమస్య అయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ లక్ష్మి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చింతలపూడి టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వైసీపి వీడి టిడిపిలో చేరిన 15 కుటుంబాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శనివారం పామూరు మండలం నర్రమారెల్ల పంచాయితీకి చెందిన 15 కుటుంబాలు వైసీపి వీడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపి వీడి పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వైసీపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో టీడీపి నాయకులు ఉన్నారు.

# డా. కృష్ణచైతన్యకు ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ అవార్డు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాలకు సంబంధించి 6వ ఎడిషన్ టైమ్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఒంగోలుకు చెందిన చైతన్య కార్డి యాక్ హాస్పటల్ డాక్టర్ బి.ఎం.వి కృష్ణచైతన్యకు తెలంగాణ ఎమ్మెల్యే హరీష్‌రావు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నే షనల్ కార్డియాలజిస్ట్ అవార్డును అందజేశారు. కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు విశ్రాంత జస్టిస్ ఎన్.వి రమణ, డైరక్టర్ అనుపమకేర్ పాల్గొన్నారు. డాక్టర్ కృష్ణ చైతన్య ఇంటర్నేషనల్ కార్డియాల జిస్ట్ అవార్డు సాధించటం పట్ల పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు.



# కుందేరు వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: నీటి ప్రవాహం తగ్గిన తర్వాత కుందేరు వాగు డ్రైనేజీ పనులు చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులకు ఆదేశం చారు. శనివారం రాత్రి చీరాల, బాపట్ల మధ్యలో ఉన్న కుందేరు వాగును చీరాల ఆర్డీఓతో కలసి జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు.కుందేరు వాగులలో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత డ్రైనేజ్ నిర్మాణాల ఆధునికరణ పనులు చేపట్టాలని మురుగునీటి (జలవనరుల)శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కువశాతంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో డ్రైనేజీలు నిండుకొని కుందేరులో వాగులో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో నీటి పారుదల సంక్రమంగా పోకపోవడంతో వరద నీరు రహదారులపైకి చేరడం తో వర్షాల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరో పక్క నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో పొలాల గట్లు తెగిపోవడం వల్ల నీరు పొలాలలోకి వెళ్లడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు, నీటి ప్రవాహం తగ్గిన వెంటనే డ్రైన్ పనులు చేపట్టాలని సంభందిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట చీరాల ఆర్డీఓ,చంద్రశేఖర్ నాయుడు,తహశీల్దార్ గోపి కృష్ణ, జలవనరుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 1న దివంగత మాగుంట సుబ్బారామరెడ్డి వర్ధంతి

## పివీఆర్ బాలుర మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ 1వ తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బారామరెడ్డి 30వ వర్ధంతి వేడు కులు ఒంగోలులో ఏర్పాట్లు ముమ్మరం జరుగుతున్నాయి. సభా స్థలి నగరంలోని పివీఆర్ బాలుర మైదానంలో ఏర్పాట్లను నాగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, బెజవాడ సురేష్ రెడ్డి, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్య, కుప్ప రంగ సాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, పాలపర్తి శీనా రెడ్డి, అయినా బత్తిన కృష్ణారావు, ప్రసాద్‌లు పరిశీలించారు.



# సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి: తహసీల్దార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని చీమకుర్తి తాసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య పేర్కొ న్నారు. ప్రతి నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే ప్రోగ్రాను జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు శనివారం చీమకుర్తి మండలం బండ్లమూడి ఎస్సీ కాలనీలో మండల తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులు గురించి వివరించారు. ప్రజలు అందరు చట్టం ముందు సమానులని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 తెలియచేస్తుందని గ్రామాలలో ఎవరైనా కులవివక్ష చూపినా, అంటరానితనాన్ని ప్రోత్సహించిన సివిల్ రైట్స్ యాక్ట్,1955 లోని ఆర్టికల్ 17 ప్రకారం అది చట్టరీత్యా నేరం, శిక్షార్హం అవుతుందని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని




వెంటనే పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. చీమకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.ప్రసాద్ మాట్లాడుతూ ఒక పౌరుడిగా గౌరవంగా జీవించే హక్కు అందరికి ఉందని దళితులు, గిరిజ నులు, మైనారిటీలు, మహిళలు మరియు వృద్ధులు అందరికీ చట్టం రక్షణ కల్పిస్తుందని ఎవరైనా వారి హక్కులకు భంగం కలిగిస్తే, మీరు ఒంటరిగా లేరు. ప్రభుత్వం, అధికారులు మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని ప్రజలు అధికారుల దృష్టికి పెన్షన్లు, ఇంటి స్థలాలు, డ్రైనేజ్ సమస్యలు మరియు కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉన్నాయని స్థంబాలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఆర్.బ్రహ్మయ్య, సిఐ డి.ప్రసాద్, యం.పి.డి.ఓ కే.రాఘవేంద్ర, అగ్రికల్చర్ ఏఓ భాస్కర్‌రావు, మండల విద్యాశాఖ అధికారి-1 నరసింహారావు, మండల విద్యాశాఖ అధికారి-2 శివాజీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శాంతిప్రియ, పిఆర్ ఏఈ సునీల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ చంద్రశేఖర్ , సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు లింగయ్య, ప్రసాదరావు , సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్ గ్రామ రెవిన్యూ అధికారి నారప రెడ్డి, పంచాయతి సెక్రటరీ వెంకట్రావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగన్నపాలెం అభివృద్ధికి కొత్త చిరునామా

## ఎంఎస్ఎంఈ పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

వీసీపల్లి, మేజర్‌న్యూస్:నవ్యాంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మహత్తర సంకల్పంతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా ప్రారంభించిన ఎంఎస్ఎంఇ పార్క్ ను శనివారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి పరిశీలించారు. పరిశ్రమల వృద్ధి ద్వారానే గ్రామీణాభివృద్ధి సాధ్యమని, అందుకోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు.పార్క్‌లో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక యూనిట్ల పనితీరు, మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి సామర్థ్యం, భవిష్యత్ పరిశ్రమ స్థాపన ప్రణాళికలు వంటి అంశాలపై సంబంధిత అధికారుల నుంచి ఎమ్మెల్యే ఉగ్ర వివరాలు సేకరించారు.యువత ప్రతి ఇంటిలోనూ ఉద్యోగం ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి వెలుగు అన్నదే సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# స్వామిత్రపై గ్రామసభ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాలలో స్వామి మిత్ర సర్వే కార్యక్రమం పై చేపట్టిన వాటిలో గ్రామసభ శనివారం జరుగుమల్లిలో సచివాలయంలో నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ వి కామేశ్వ రరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మీతో సర్వే2లో ఈ మండలంలో కె బిట్రగుంట ఎన్వీవి కంద్రిక చిలుకూరుపాడు తూమాడు వావిలేటిపాడు గ్రామా లలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జరుగుమల్లిలో గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవల ఈ గ్రామంలో చేపట్టిన సర్వేలో పెండింగ్లో ఉన్న వాళ్ళకి నోటీస్ అందజేయడం జరిగిందన్నారు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచోట ఈ గ్రామసభలో



చర్చించుకోవడం తీర్మానం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈస్వామి మిత్ర సర్వేకు సచివాలయ సిబ్బంది సహకారంతోనే ఈ కార్యక్రమం ముందుకు రావడం జరిగిందని ఆయన సందర్భంగా తెలిపారు. పనిచేసే సిబ్బందికి ప్రభు త్వం గుర్తిస్తుందని గుర్తించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తీసుకున్న జీతానికి న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు డి.సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జయరామరెడ్డి, జరుగుమల్లి సొసైటీ ప్రెసిడెంట్ నల్లమోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థినులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని చీరాల నాగరత్న వైద్యశాల గైనకాలస్ట్ డాక్టరు యార్లగడ్డ అంజలీ తెలిపారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరు ఆర్‌వివి హైస్కూల్‌లో విద్యార్థినులకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరి శభ్రత అలవరుచు కోవాలన్నారు. ఆహరపదార్ధాల్లో లోపాలు వివరించారు. పౌష్టికారాం తీసుకోవాలని సూచించారు తద్వార దృఢత్వం కలిగి చదువులో ముందంజలో రాణిస్తారన్నారు. బాలాకల తల్లులు కూడ పిల్లల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గుమ్మడి కిషోర్, నరేష్, ఉపాధ్యాయులు, బాలికల తల్లులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల ప్లాంటేషనులో కదిరి పార్ధసారధి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమఅభ్యసనలో భాగంగా బంతిపూల ప్లాంటేషన్ అదేవిధంగా కూరగాయల సాగును కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషిని అభినందిస్తూ సాగుచేసిన కూరగాయలు బంతిపూలను గ్రామాల్లో ప్రజలకు గిట్టుబాటు ధరకు విక్రయించాలని అదేవిధంగా విద్యార్థులు వ్యవసాయ రంగంలో మెళకువలు తెగుళ్ల నివారణ, అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన చర్యలు గ్రామీణ రైతులకు వివరించాలని విద్యార్థులకు సూచించి విద్యార్థుల మంచిప్రతిభ కనబరచి కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని తెలిపి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## జడ్పి హైస్కూలులో నోబ్యాగ్ డే

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నోబ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు భోదనేతర పనులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన, వకృత్వపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం చివరి శనివారంను నోబ్యాగ్ దేగా ప్రకటించి ఉల్లాసంగా ఉత్సహంగా ఉండేలా వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** పరిపాలనలో రోడ్లు, పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకుండా, నిరుద్యోగులకు ఉపాధి చూపించకుండా, 'కోటి సంతకాల సేకరణ' అంటూప్రజలనుమభ్యపెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలోమార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి రావి బాషాపతి రెడ్డి, తర్లుపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉడుములచిన్నపరెడ్డి, చెన్నారెడ్డి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటరెడ్డి, యువనాయకులు రావి కపిల్ రెడ్డి, తర్లుపాడు మండల టిడిపి నాయకులు పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, కంచర్ల కాశయ్య, ఈర్ల వెంకటయ్య, బొంబాయి వలి, కాళంగి పెద్ద శ్రీను, గోసు వేంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహ, నంబుల లక్ష్మయ్య, గౌతుకట్ల సుబ్బయ్య, కందుల చిట్టిబాబు, మేకల వెంకట్, వేసుపోగు జాన్, ఐటిడిపి మండల అధ్యక్షులు, శ్యామ్ ప్రతాప్, ఈర్ల పెద్దకాశయ్య, చెన్నారెడ్డి, టిడిపి నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి,జనసేన నాయకులు చీకటి శివాకాశి, మండల అధికారులు మార్కాపురంఏఓబుజ్జిబాయ్, రెవిన్యూ ఆర్ఐ శ్రీ చరణ్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ బుర్రి చంద్రశేఖర్, ఈపిఓఆర్డీ జిరాఘవరావు, వెటర్నరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, హార్టీకల్చర్ అధికారి రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 'దిత్వా' తుఫాన్‌కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డిఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'దిత్వా' తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు హెచ్చరించారు. భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సముద్ర తీర ప్రాంతాలైన కొత్తపట్నం, మడనూరు, ఈతముక్కల, పాకల, ఊళ్ళపాలెం, కనపర్తి బీచ్‌లలో తుపాను కారణంగా సముద్ర అలలు తీవ్రంగా ఉన్నందున బీచ్ ప్రాంతాలకు వెళ్లవద్దని, సముద్రంలోకి దిగరాదని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. అత్యవసరమైతే తప్ప



ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. భారీ వర్షాలు కురిచే నేపథ్యంలో కాలువలు, చెరువులు, చప్టాలలో నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలను ఎవ్వరూ దాటరాదని, పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు, విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి. రోడ్లపైకి వర్షపు నీరు చేరే అవకాశం ఉన్నందున సుదూర ప్రయాణాలను పూర్తిగా వాయిదా వేసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినట్లు లేదా స్తంభాలు కూలినట్లు గమనిస్తే, వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే, వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు కాల్ చేయండి.

# మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం

**మొదటి పేజీ తరువాయి** ఒంగోలును వదిలేసి, 120 కిలోమీటర్ల దూరంలోని నెల్లూరుకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు జేఏసీగా ఏర్పడి 55 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశారు. రోడ్డెక్కి రాస్తారోకోలు, ధర్నాలు, బందులు నిర్వహించారు. కనిపించిన ప్రతి నాయకుడికి, ప్రతి అధికారికి అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఎంత పోరాటం చేసినా, దుర్మార్గుడైన జగన్ మనసు కరగలేదు. అతనికి భయపడి ఆ పార్టీ నాయకులు కనీసం దీక్షలవైపు తొంగి చూడలేదు. అయినప్పటికీ ప్రజలు మౌనంగా భరించారు. ప్రతి చిన్న పనికి నెల్లూరు వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు. ప్రజల్లో బాధ, కోపం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వెళితే, ఎలా ఉంటుందనేది వైసిపి నేతలకు బాగా చూపించి బుద్ధిచెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిణామాలే 11 సీట్లకు పరిమితమయ్యేలా చేశాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో తప్పకుండా కలుపుతామని హామీ ఇచ్చాము. ప్రజలు కూడా మమ్మల్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించారు. ఎన్నికలయ్యాక కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాల్సిందేనని చంద్రబాబు గారితో సహా అనేకమంది నేతలకు ఎన్నోసార్లు విన్నవించాను. అంతకుముందు లోకేష్ పాదయాత్రకు వచ్చిన సందర్భంలోనూ, ఈ ఏడాది ఫిబ్రవరిలో చంద్రబాబు నాయుడు కందుకూరు వచ్చినప్పుడు కందుకూరు ప్రజల బలమైన డిమాండ్‌ను వినిపించడం జరిగింది. దాని ఫలితంగానే ఇప్పుడు కందుకూరు ప్రజల కల నెరవేరింది. వచ్చే ఏడాది సంక్రాంతి లోపే గెజిట్ కూడా విడుదల కావచ్చు. మా ప్రాంత కోరికను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జీవితాంతం మా ప్రజల రుణపడి ఉంటారు. ఇంకా సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్లు, మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, స్వామి, అనగాని సత్యప్రసాద్, ఇంకా మిగిలిన నేతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సోమవారం అంటే డిసెంబర్ ఒకటవ తేదీ మధ్యాహ్నం నుంచి కందు కూరులో భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఇందులో భాగస్వామ్యం అవుతాయి. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసేం దుకే ప్రజల తరపున ఈ ర్యాలీ జరుగుతుందని తెలిపారు.

**ఆచారాలకు ఎలాంటి భంగం కలిగించలేదు**

కందుకూరులో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధి విషయంలో ప్రచారం జరుగుతున్నవి అన్నీ అవాస్తవాలే. ఆలయ ఆచారాలకు, ఆచారవంతుల సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలిగించడం లేదు. ఆలయానికి ఆదాయం పెంచాలన్న ఆలోచన తోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం. త్వరలో ఆచారవంతులు, పట్టణ పెద్దలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి, ఆలయ అభివృద్ధికి ఏమి చేయాలో, ఎలా చేయాలో నిర్ణయాలు తీసుకుంటాం. 1800 ఎకరాల గర్భ కంద్రిక భూముల సమస్యను పరిష్కరించడం, దాదాపు 30 కోట్లతో కందుకూరు మండలానికి తాగునీరు అందించే పథకం, పట్టణంలో నాలుగో తరగతి ఉద్యోగుల స్థలాల సమస్యకు పరిష్కారం, ఇంకా రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి పనులతో ప్రజలకు మంచి చేసే పనిలో తాము బిజీగా ఉన్నామని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, షేక్ సలాం, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరు శైలజ, కూరపాటి మాధవి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




సింగరాయకొండ, పొన్నలూరు మండలా లకు చెందిన స్వయం సహాయక మహిళలకు 80.35 కోట్ల రూపాయల మెగా చెక్కును మంత్రి అందజేశారు. టంగుటూరు, సింగరాయకొండ మండలాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు 25 కోట్ల రూపాయల మేర యూనిట్ల శాంక్షన్ లెటర్స్‌ను అందజేశారు.

**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మారి టైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి లక్ష్మీప్రసన్న, తాసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువల ఆధునీకరణకు ముందస్తు ప్రతిపాదనలు

**మొదటి పేజీ తరువాయి** ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. డిఈ స్వామినాయక్ మాట్లాడుతూ జంగిల్ క్లియరెన్స్, కట్టల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు వంటి 70 పనులకు రూ.6.50 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. నీటి సంఘాల నాయకులు సూచించిన మరిన్ని పనులను కూడా ప్రతిపాదనల్లో చేర్చుతామని చెప్పారు. వేసవికాలంలో పనులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. పర్చూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ 2014-19లో అడుగడుగునా అభివృద్ధి జరిగిందని,2019-24లో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యానికి గురయ్యా యని చెప్పారు. ఎమ్మెల్యే ఏలూరి కృషితో నాగార్జున సాగర్ కాలువలన్నీ 2014-19 మధ్య పునరుద్ధరించబడ్డాయని గుర్తుచేశారు. 2019-24 వైసీపీ ప్రభుత్వ కాలంలో కాలువలపై ఎలాంటి శ్రద్ధ చూపకపోవడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడ్డారని తెలియజేశారు.

# దిత్వాహ్ తుపాను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**




దిత్వాహ్ తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని కలెక్టర్ చెప్పారు. బోట్లను సముద్రంలోకి అనుమతించేది లేదన్నారు. ఆ మేరకు మత్స్యశాఖ అధికారులు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తాకుతూ తుపాను వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లా వరకు తుపాను తాకిడి ఉండవచ్చన్నారు. బాపట్ల జిల్లాకు భారీ వర్ష సూచన ఉంద న్నారు. తుపాను తీరం దాటే వరకు ఆయా శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి కేటాయించిన విధులు బాధ్యతతో చేపట్టాలన్నారు. వర్షం అధికమైతే పంట కాల్వలు గండు పడే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలలో ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పంట కాల్వలపై ఉన్న కల్వర్టుల వద్ద పూడికతీత పనులు చేపట్టాలని, గుర్రపుడెక్కలను తొలగించాలన్నారు. ఇప్పటికే చెరువులు, కాల్వ కట్టలు తెగిన ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చాలన్నారు. భారీ వర్షాలకు విద్యుత్ తీగలు, స్తంభాలు దెబ్బతింటే తక్షణమే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. తాగునీరు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి నీటి పథకాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాల న్నారు. నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకో వాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశిం చారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల సం రక్షణను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## లక్ష్మి నరసింహస్వామి పల్లకీ సేవ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణం లోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం శ్రీ నారసింహ స్వామి వారికి పల్లకి సేవాకార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి పూజలు నిర్వహించి భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు కంబాలదిన్నె శ్రీనివాసులు, బచ్చలి భాస్కర్, తాళ్లూరి చంగాలయ్య, రఘురామిరెడ్డి, వెంకటప్పారెడ్డి, పాల్వాది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ప్రజలు తమకు ఎటువంటి సమస్యలు ఉన్న టీడీపీ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా దర్బార్' తనకు తెలియచేయవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు.



## ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని పిడికిటి వానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాంగణంలో శనివారం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిల కోసం నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలు సందడి చేశాయి. విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా సమాజానికి ఉపాధ్యాయులు కూడా ఆరోగ్యవంతులై ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు ఎం.వి.భాస్కర్, ఎం.జె.ఇందిరా ప్రసాద్ హాజరై ఆటల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులను అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



పామూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ నాయకులు, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మండల మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి స్పష్టం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని అను మునిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాశీనాయన అన్నదాన సేవాసత్రం ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కాలుష్య ముప్పుతో వణికిపోతున్న ఈ సమయంలో పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ టిడిపి నాయకుడు దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

## కోడూరి శేషబ్రహ్మాచారికి ఘన సత్కారం



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి శేష బ్రహ్మాచారి మార్టూరు పర్యటన సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో మార్టూరు మండల విశ్వబ్రాహ్మణులందరూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేష బ్రహ్మాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ద్వారా మీకు సహాయం అందించడానికి ప్రయత్నం చేస్తానని అలాగే మీరందరూ అడుగుతున్న కమిటీ హాల్ గురించి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి మార్టూరులో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మార్టూరు విశ్వబ్రాహ్మణ అందరూ కోడూరి శేష బ్రహ్మాచారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కదలి జగదీష్ ట్రెజరర్ మచ్చా సుధాకర్, కొండిపర్తి నాగు, కొండముది రఘుబాబు, యూత్ నాయకుడు కొండిపర్తి వినయ్, ఉండవల్లి కృష్ణమూర్తి, నవులూరి మల్లికార్జున, మచ్చా శేషాచారి, గుంటుపల్లి చందు సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి సాహితీ కౌముది సభ్యుల విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానానికి నైవేద్యం, అన్నప్రసాదాల ఏర్పాటు కోసం అవసరమైన సామగ్రిని సాహితీకౌముది సంస్థ సభ్యులు అంకితభావంతో విరాళంగా అందచేశారు. సాహితీ కౌముది సంస్థ సభ్యులు వారణాసి రఘురామశర్మ స్వామి వారి నైవేద్య ప్రసాదం తయారి కోసం 15 వేల రూపాయల విలువ చేసే ఇత్తడి పాత్రలను, చప్పిడి వీరయ్య 10 వేల రూపాయల విలువ గల కూర బక్కెట్లు, 150 స్టీల్ గ్లాసులు, జగ్గులు వాటర్ పైపులను విరాళంగా అందించారు. దేవాలయ కార్యకలా పాలకు అవసరమైన ఈ వస్తు సామాగ్రిని సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, కమీటీ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, నూతి ప్రసాదు, మద్దా ఆంజనే యులు స్వీకరించి దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాహితీకౌముది అధ్యక్షులు శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, అన్నప్ర సాదాల నిర్వహణలో ఇలాంటి సేవా కార్యాలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు.

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన జనల్ మేనేజర్



కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండేపి పొగాకు వేలం కేంద్రాన్ని శనివారం టుబాకో బోర్డు రీజనల్ మేనేజర్ యస్.రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వేలం ప్రక్రియను పరిశీలించి రైతులు కొనుగోలుదారులతో మాట్లాడారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ధరల స్థితిగతులను తెలుసుకున్నారు. రైతుల కృషికి తగిన రీతిలో అన్ని రకాల పొగాకు రకాలకూ న్యాయమైన ధరలు చెల్లించాలని కొనుగోలుదారులకు ఆయన సూచించారు. రైతుల సంక్షేమం దృష్ట్యా, మార్కెట్లో రైతులకు పారితోషికం దక్కేలా బోర్డు కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.



## రైతులు వరి కోతలు కోయవద్దు

రేపల్లె, మేజర్‌న్యూస్:మండలంలోని రైతుల అందరికీ కూడా మండల వ్యవసాయ అధికారి ఒక ముఖ్య గమనిక 29వ తారీకు నుండి రెండో తారీకు వరకు తుఫాను ప్రభావం అధికంగా ఉండటం వలన రైతులందరూ కూడా కోతలు కోయిరాదని వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. శనివారం కోత కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఒకవేళ కోసిన ధాన్యాన్ని జాగ్రత్తగా పరచుకోవాలని కొనుగోలు కేంద్రాలకి త్వరగా రైతులు అమ్ముకోవాలని మండలంలో 70 టార్పాలిని పట్టాలు అందుబాటులో ఉన్నాయని ఎవరైనా ధాన్యం ఆరబోసినప్పుడు వర్షంలో తడవకుండా టార్పాలని పట్టాలు క్రింద తెలిపిన రైతు సేవ కేంద్రాల్లో పేటేరు, పిరాట్లంక పొటుమెరక, సింగుపాలెం, బేతపూడి, చోడయపాలెం, గుడికాయలంక గ్రామాలలో టార్పాలిని పట్టాలు అందుబాటులో ఉన్నాయని దయచేసి రైతుల ఉపయోగించుకోవాలి అందరూ కూడా తమ పంటలను కాపాడుకోవాలని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు. ఏమ్కెనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 1967 లేక 7702806804 చేయాలని తెలిపారు.

## డ్రగ్స్ వాడకంతో భవిష్యత్తు నాశనం: ఎస్సై




వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపి ఎస్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్ సూచనల మేరకు శక్తి టీం ఎస్సై హరిబాబు మరియు కానిస్టేబుల్ కే.సుబ్బారావు, సునీతా వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతీ వివేకానంద హై స్కూల్ లలో పిల్లలు, బాలికలు, యువత భద్రతను పెంపొందించేందుకు శక్తి యాప్ వినియోగంపై, మాదక ద్రవ్యాల ప్రమాదాలపై "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారం, అలాగే పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు హరిబాబు, బి.లక్ష్మీ కనకదుర్గ. నౌషాద్ తదితరులు మరియు చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఇంచార్జి ఎస్సై. హరిబాబు, సుబ్బారావు (కానిస్టేబుల్), సునీతా(కానిస్టేబుల్) పాల్గొన్నారు.

## మోటుపల్లిలో కిమ్స్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజా మం డలం మోటుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో 273 మంది రోగులకు కంటి, ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి గుండె, కిడ్నీ సమస్యలపై చికిత్స సూచనలు అందించారు. రోగనిర్ధారణ చేసిన 50 మందికి ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే, ఎఫ్‌సిఐ కార్డుల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు చేస్తామని కిమ్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. క్యాంపులో వైద్యులు రామాంజనేయులు, సాగర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆటోను ప్రైవేటు బస్సు ఢీకొనడంతో మహిళ మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వస్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఒక మహిళ మృతి చెందిన సంఘటన రాజుపాలెం సమీపంలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు టెంకాయచెట్లపాలెం గ్రామం నుండి కొంతమంది రాజుపాలెంలో జామాయిల్ చెట్ల నుండి ఆకులు మిషన్లో వేసి పొడి చేసే పనికి ఆటోలో వెళుతుండగా ఒంగోలు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న బస్సు రాజుపాలెం సమీపంలో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. టెంకాయ చెట్ల పాలెం గ్రామా నికి చెందిన వాయన లక్ష్మి 34 మృతి చెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. స్థానిక ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పనుల నాణ్యతలో రాజీపడొద్దు

### నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రి డీఎస్ బీవీ స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహం, చేపల మార్కెట్ పనులను మంత్రి పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

### పేద విద్యార్థులు ఉన్నత విద్యతో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం - వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు

### ఆర్వో ప్లాంట్ల ద్వారా సురక్షితమైన తాగునీరు - గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీలో మంత్రి స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేశాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉమ్మడి జిల్లాకు ఒక వైద్యాధికారి నియమించాం. పాఠశాలలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్నాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలి. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.







# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

- దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల
- ఒంగోలులో ఉల్లాసంగా విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. విభిన్న ప్రతిభావంతుల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటిలు, క్రీడలు శనివారం ఒంగోలు డిఆర్ఆర్ఎం హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దామచర్ల ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సాహిస్తూ దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగేందుకు క్రీడలు ఉత్తమ మార్గం అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ దివ్యాంగులకు అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సుమారు 500 మందికి పైగా దివ్యాంగులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ శిరిపురం వెంకటరావు, నిర్వహణాధికారి, శాఖ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్.సువార్త, జిల్లా విద్యాశాకధికారి అధికారి కిరణ్‌కుమార్, డిఎస్‌డివో రాజేశ్వరి, అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష పాల్గొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రత్యేక పాఠశాలలు, ప్రభుత్వ బాలరు వసతి గృహ విద్యార్ధులతో పాటు వివిధ ప్రైవేటు ప్రత్యేక పాఠశాలలు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలుకు ఎంపి మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఆదివారం ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 4.30కి పి.వి.ఆర్ బాలుర వున్నత పాఠశాల ఆవరణలో జరుగుచున్న కీ.శే. మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి పనులు పరిశీలనలో టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డితో కలిసి పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో ఆర్.డి.ఓ ఆఫీసు ఆవరణలోని యన్. టి.ఆర్. కళాక్షేత్రంలో జరుగు ఒంగోలు కళామిత్ర మండలి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 6.30కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 1న ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు ఒంగోలు పట్టణంలో వివిధ ప్రాంతాలలో అభిమానులు ఏర్పాటు చేయు కీ.శే మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటాలకు విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాలలో టిడిపి యువనాయకులు, మాగుంట రాఘవ రెడ్డితో కలిసి పాల్గొంటారు. 9.30కి ఒంగోలులో ప్రకాశం భవనం వద్ద నుండి జిల్లా యంత్రాంగం నిర్వహించు ఎయిడ్స్ రాలీలో పాల్గొంటారు. 10 గంటలకు పి.వి.ఆర్. మునిసిపల్ బాలుర వున్నత పాఠశాల ఆవరణలో జరుగు కీ.శే. మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి సభలో టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలులో యపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



## త్వరలో ఒంగోలు పాల డెయిరీని పునఃప్రారంభిస్తాం

**మొదటి పేజీ తరువాయి** ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత పశువైద్య శిబిరాలు, దాణా పంపిణీ చేస్తున్నామన్నారు. పాడి రైతుల కోసం గోకులం షెడ్ల నిర్మాణానికి చేయూత ఇస్తున్నామన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.3.65 కోట్ల వ్యయంతో 150 గోకులం షెడ్లను నిర్మించినట్టు తెలిపారు. ఒంగోలు పాల డెయిరీని మళ్లీ తెరిపించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఇటువంటి పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ, ప్రకాశం జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు, ఒంగోలులోని వెటర్నరీ పాలీ క్లిన్ ఉప సంచాలకులు డాక్టర్ ఎన్.జగత్ శ్రీనివాస్, ఈ.ఓ.డి.ఎల్.డి.ఓ ఉప సంచాలకులు డాక్టర్ మురళీకృష్ణ, ఒంగోలు ఉప సంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర, ఆర్.ఏ.డి.డి.ఎల్ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.సంధ్య, ఒంగోలు మార్కెట్ యార్డు ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు టౌన్ తెదేపా అధ్యక్షులు బండారు మదన్, నీటి సంఘం అధ్యక్షుడు బత్తినేని కృష్ణమూర్తి, కొప్పోలు మాజీ సర్పంచ్ కాట్రగడ్డ రఘుపతి, టీడీపీ మాజీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, కపిల్ భాషా, భాస్కర్, మీరవలి, దాసరి పేరయ్య, దొడ్డ శేఖర్, పారా రమేష్, వెంకట స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.





## 20 ఏళ్ల సమస్యకు 24 గంటల్లో పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: ఛాయ్ 3.0లో భాగంగా ఇంటి గేటుకు అడ్డుగా విద్యుత్తు స్తంభం ఉన్న సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపారు. ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే 'మీ సహాయం మరచిపోలేమంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పచ్చవ చంద్రశేఖర్, కెఎస్ఎస్ సభ్యుడు బేనంకొండ కాశీ, కాంట్రాక్టర్ షేక్ జంషీర్ అహ్మద్, విద్యుత్ శాఖ ఏఈ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు అప్రమత్తతో ఉండాలి

సూర్య ప్రతినిధి బాపట్ల




కొన్ని దశాబ్దాలుగా మానవ సమాజం పైన పెను ప్రమాదం చూపిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలంటే యువత చైతన్యమై ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై ఈ వ్యాధి ఏ విధంగా మనుషులకి సోకుతుందనే విషయాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకుని మీరు ప్రజలకు ఈ వ్యాధి సోకకుండా చూడాలని,జీవితం ఎన్నో అద్భుతమైన రంగుల మయంగా ఉంటుందని నేను అటువంటి జీవితాన్ని చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడి యువత తన ప్రాణాలు కోల్పోతున్నారని జీవితాన్ని ఆవేశంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుని విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని సురక్షితమైన లైంగిక అలవాటులను అలవర్చుకోవాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయమ్మ పేర్కొన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిశా శనివారం బాపట్లలోని అంబేద్కర్ మార్గంలో ముగ్గుల పోటీ వివిధ స్వచ్ఛంద సంస్థల మహిళా సిబ్బందితో మరియు బాపట్లలోని పి. ఎస్. కె నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలతో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే లలిత రాజేశ్వరి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మౌనిక బాపట్ల జిల్లా దిషా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం.చైతన్య కుమార్, క్లస్టర్ ప్రివేయషన్ ఆఫీసర్ పి.కిరణ్ కుమార్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ మేదరమెట్ల ప్రాజెక్టు డైరెక్టర్ బి వి సాగర్ గ్రామ సిరి టి. ఐ ప్రోగ్రాం మేనేజర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, చీరాల మహిళా మండలి ప్రోగ్రామ్ మేనేజర్ కె వెంకట్రావు పి.ఎస్. కే నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు కళాశాల సిబ్బంది జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ఔట్ ఈచ్ వర్కర్స్ పీఏలు సిబ్బంది పాల్గొన్నారు.



## ధనుర్మాసంలో మేలుకొలుపు, నగర సంకీర్తన

నగరం, మేజర్‌న్యూస్: స్వామి శర్దానంద, స్వామి లక్ష్మణానంద సరస్వతిని స్మరించుకుంటూ హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలవికాస్ జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శనివారం నగరం శ్రీగిరిపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిసెంబరు 16వ తేదీ నుంచి నిర్వహించే ధనుర్మాసం సందర్భంగా తెల్లవారు ఝామున మేలుకొలుపు, నగర సంకీర్తన నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, కన్వీనర్లు బొలగాని వెంకటేశ్వర్లు, బయ్యన వెంకట్రావు, పేరం కోటేశ్వరరావు, యార్లగడ్డ చింతయ్య, ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, దండుప్రోలు వెంకట్రావు, మోదడుగు సూరిబాబు, తులసి రాజేష్, చిట్టా గంగాధర్, యేమినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని మండాదివారి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మందాది కృష్ణారెడ్డి కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, ఈదుళ్ల రంగారెడ్డి కుమార్తె తేజశ్రీల వివాహ రిసెప్షన్ వేడుక శుక్రవారం సికింద్రాబాద్‌లోని పిన్ కోడ్ హోటల్‌లో జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖ పట్నం వైసీపీ పరిశీలకులు కదిరి బాబూరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తురకపల్లి సర్పంచ్ రవీంద్ర రెడ్డి ఉన్నారు.

## చారిత్రక ప్రదేశాలను సందర్శించుటకు బయలుదేరిన విద్యార్థులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించుటకై విద్యార్థిని విద్యార్థులతో రెండు బస్సులలో శనివారం విహారయాత్రకు బయలుదేరి వెళ్తున్నట్లు నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా సమగ్ర శిక్ష వారి ఆర్థిక సహాయంతో విద్యా విజ్ఞాన యాత్రకు 71 మంది విద్యార్థులు వారికి తోడుగా ఏడుగురు ఉపాధ్యాయులు రెండు బస్సులలో వెళ్ళటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి మరియు వివిధ చారిత్రక ప్రదేశాలు సందర్శించడం ద్వారా మన సాంప్రదాయ సంస్కృతులను అవగాహన చెందడం కోసం సహజ వనరులను సందర్శించడం ద్వారా వివిధ వ్యక్తిగత నైపుణ్యాలు అభివృద్ధి చెందటమే కాకుండా విద్యార్థులలో ఒకరి పట్ల ఒకరు ఆరోగ్యకరమైన మానవీయ సంబంధాలు పెంపొందుతాయన్నారు. కనుక ప్రభుత్వం మనకందించిన సహకారాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బస్సు యాత్రకు పచ్చ జెండా ఊపి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించాలనే లక్ష్యంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ పని చేస్తుందని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వెజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల – చీరాల రహదారిలో జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి రహదారులు,మున్సిపాలిటీ రోడ్లలో అధికంగా ప్రమాదాలు జరుగు తున్నాయని వాటిని నివారించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ ప్రమాదాలను అరికట్టేందుకు సభ్యులందరూ చర్చించి, బైపాస్ రోడ్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బోర్డుల ఏర్పాటుకు సభ్యుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.చీరాల బాపట్ల రహదారిలో సభ్యుడుసుబ్రహ్మణ్యం,స్నేహితుడు ఆంజనేయ కిషోర్ ఆర్థిక సహాయంతో హెచ్చరిక బోర్డును పెట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,సహాయ కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,కోళ్లపూడి కుమార్,సుబ్రమణ్యం, యాశం రాజా రమేష్,బీమా కోటేశ్వరరావు,నరాలశెట్టి నాగరాజు, ఏసోబు,మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలి



చీరాల, మేజర్‌న్యూస్: స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రహరీ గోడ లేకపోవడంతో స్మశాన వాటిక ప్రాంతం చెత్తతో నిండిపోయిందని, మరో పక్క పందుల కుక్కలకు ఆవాసాలుగా మారిందని తక్షణమే ప్రహరీ గోడను నిర్మించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను ఈపురుపాలెం గ్రామస్తులు వేడుకుంటున్నారు. చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీలోని గర్ల్స్ హైస్కూల్ వెనుక వైపు ప్రాంతంలో గల హిందూ స్మశాన వాటిక చెత్తతో నిండిపోయింది. స్మశాన వాటికలోకి వెళ్లేందుకు వీలు లేకుండా రహదారి మొత్తం చెత్తతో నిండిపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో మృతదేహంతో స్మశాన వాటికకు వచ్చే మృతిని కుటుంబ సభ్యులు, బంధువులు అసౌకర్యానికి గురవుతున్నారు. దీనితో పాటు అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు మంచి నీటి పంపు ఇతర సరైన సౌకర్యాలు కూడా లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ఎక్కడెక్కడ నుంచి తీసుకొచ్చిన చెత్తను ఇక్కడ పారబోస్తున్నారని, స్మశాన వాటిక ప్రాంతం పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారిందని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెత్త తొలగింపుచర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని స్థానికులు ఆకురాతి పాండురంగారావు, బత్ర నరసయ్య గ్రామస్తులు వేడుకుంటున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్ పట్టాలు సిద్ధం

నగరం, మేజర్‌న్యూస్: దిత్వా తుఫాను కారణంగా స్థానిక మండల పరిధిలోని ఎనిమిది రైతు సేవా కేంద్రాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వర్షానికి తడవకుండా 80 తార్పాలిన్ పట్టాలను సిద్ధంగా ఉంచామని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని ఆర్ఎస్‌కెలకు తార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ శేషగిరిరావు అన్నారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోను రౌడీ షీటర్ల కు,వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు కౌన్సిలింగ్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ఎండి మొయిన్ సూచనలతో నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, పోలీస్ నిబంధనలు అతిక్రమించి నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన శిక్షలు అమలు అవుతాయని పోలీసులు హెచ్చరించారు.

# వరద నీటి తొలగింపు చర్యలు చేపట్టాలి



చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ తో ప్రభావంతో ఇళ్ల మధ్య నిలిచిన వరద నీరు ఇప్పటికి తగ్గకపోవడంతో చీరాల పట్టణంలో జాన్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని తొలగించాలని వార్డు ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. చీరాల పట్టణంలోని 31 వ వార్డు జాన్ పేటలోని అంబేద్కర్ స్కూల్ వెనుక వైపు గల సందుల దొడ్డి ప్రాంతంలో గత నెల రోజుల క్రితం వచ్చిన తుఫాన్ ప్రభావంతో నివాస గృహాల మధ్య భారీగా వరద నీరు చేరింది. తుఫాన్ వచ్చి నెలరోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ వరద నీరు తగ్గలేదని అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు.వరద నీటితో పాటు డ్రైనేజీ నీరు కూడా కలిసి ఇళ్ల మధ్య నిల్వడంతో ఇళ్ళలోకి వెళ్లేందు కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాములు జర్రులు సైతం ఇళ్లలోకి వస్తున్నాయని భయం దోమలకు గురి అవుతున్నారు.మరో పక్క చలి కాలం కావడంతో దోమలతో తీవ్ర ఇబ్బందుల కు గురి అవుతూ విష జ్వరాల భారిన పడుతు న్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇళ్ల మధ్య నిలిచినా నీటిని మోటార్ల ద్వారా తొలగింపు చర్యలు చేపట్టి, అనారోగ్యాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌కు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పవన్ కళ్యాణ్ కి జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని సిఎం చంద్ర బాబు నాయుడుకు,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అధికారులకి కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వెల్పూరి శ్రీనివాసరావు బహిరంగ లేఖ రాసినట్లు శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ అంబేద్కర్ జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా అసాంఘిక శక్తులు, పవన్ కళ్యాణ్ మీద దాడులు చేయడానికి ప్రయత్నించారని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వెల్పూరి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో రాజశేఖరరెడ్డి,జగన్ లు పవన్ కళ్యాణ్ మీద దాడులు చేయడానికి అనేక సార్లు కుట్రలు పన్నిన విషయం బహిరంగ రహస్యం అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.రాష్ట్రంలో నేర చరిత్ర ఉన్న పార్టీ అధ్యక్షుడు జగన్ ఒక్కడే అని శ్రీనివాసరావు గుర్తు చేశారు.పవన్ హత్యకు జగన్ ఎన్నికల ముందు ప్రయత్నాలు చేశారని, ఎన్నికల సందర్భంగా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారని శ్రీనివాసరావు తెలిపారు.పవన్ కారణంగా జగన్ రాజకీయ సమాధి అయ్యారని, అందువల్ల పవన్ కళ్యాణ్ మీద దాడులు చేస్తున్నారని,గతంలో పవన్ మీద రెక్కి నిర్వహించారని,వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు మీద చర్యలు తీసుకోవాలని,పవన్ కళ్యాణ్ కి ఎలాంటి హాని జరిగినా రాష్ట్రం అగ్నిగుండం గా మారుతోందని, పోలీసు అధికారులును బట్టలు విప్పి కొట్టాలి అని యువత ను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన జగన్ బెయిల్ రద్దు చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ప్రభుత్వం మెతక వైఖరి కారణంగానే జగన్ రాష్ట్రంలో అరాచకం చేస్తున్నారని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత



మార్టూరు, మేజర్‌న్యూస్: తప్పిపోయిన బాలికను అర గంట వ్యవధిలోనే తల్లిదం డ్రులకు అప్పగించిన మార్టూరు పోలీసులు. వివరాల్లోకి వెళితే నాగరాజు పల్లి సెంటర్ వద్ద ఒంటరిగా సంచరిస్తూ వచ్చి పోయే బస్సులను ఏ ఊరు పోతాయని అడ్రసు అడుగుతుం డగా, అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న మార్టూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదా, ఏఎస్ఐ మహబూబ్ బాషా, వారి స్టేషన్ సిబ్బంది కలిసి సదరు బాలికను మహిళా కానిస్టేబుల్ సమక్షంలో విచారించి వారి తల్లిదండ్రులు వివరాలు తెలుసు కొని సదరు బాలిక బల్లికురవ మండలం, నక్క బొక్కలపాడు గ్రామానికి చెందిన బాలికగా గుర్తించి తల్లి ఇష్టంశెట్టి పవిత్ర కోపపడినందుకు అలిగి ఇంట్లో చెప్పకుండా ఎటైనా వెళ్ళిపోదామని బాలిక పేరు ఇష్టంశెట్టి సింధు 9వ తరగతి బల్లికురవ జెడ్పిహెచ్ స్కూల్‌లో చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. తప్పిపోయిన అరగంట వ్యవధిలోనే ఆమెను వారు తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్సై, ఏఎస్సై, సిబ్బందిని సిఐ శేషగిరిరావు అభినందించారు.




## రోటరీ ఎయిడ్స్‌పై అవగాహన

మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కొణిదెన సెంటర్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, రోటేరియన్స్ మోటుపల్లి అంకయ్య చల్లగుండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ విష్ణు తేజ, డాక్టర్ గాగ్రేయ, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ సాయిప్రసాద్, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ షారుక్, జోసఫ్, వసంత, హాస్పటల్ స్టాఫ్, శ్రీనివాస స్కూల్, రోటరీ క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు టకారిపాలెంలో నూత నంగా డ్రైనేజి కాలువలు నిర్మాణానికి మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రాధాన్యత క్రమంలో సిమెంట్ రహదారులు ,డ్రైనేజి కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, వార్డు బూత్ ఇంచార్జీలు షేక్ ఖాదర్ బాషా, షేక్ లాల్ బాషా, కెవిఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి వాజపేయి విగ్రహ ప్రతిష్టాపన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఒంగోలు ఆఫీస్‌లో సీనియర్ నాయకులు రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి షఫీ, మీడియా ఇంచార్జి ధనిశెట్టి రాము పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ఏర్పాటుకు తగిన స్థలపరిశీలన త్వరగా పూర్తి చేయాలని, వెంటనే విగ్రహ ఏర్పాటు చేస్తామని తెలియ చేయడం జరిగింది.

# గిరిజన రైతుల వారసత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి: దేవరకొండ రాము

సూర్య ప్రతినిధి బాపట్ల



జిల్లాలోని బాపట్ల మండలం స్టూవ ర్టుపురం గిరిజన రైతులు ప్రభుత్వమే ఇచ్చిన వారసత్వ భూములకు పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయాలని అధికారులను కోరుతూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ రాము జేసీ కి వినతి పత్రం ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1915 నుండి తరతరాలుగా సాగుచేస్తున్న ఈ భూములు చీరాల మండలంలోని ఈపూరుపాలెం, బోయినవారిపాలెం పంచాయితీలతో పాటు బాపట్ల మండలంలోని స్టూవర్టుపురం, బేతపూడి, మురుకొండపాడు గ్రామాల పరిధిలో కలిపి సుమారు 2,000 ఎక రాలు ఉన్నట్లు రైతులు తెలిపారు. ఈ భూములన్నీ మురుకొండపాడు రెవెన్యూ పరిధిలోకి వస్తాయని వారు పేర్కొన్నారు.ఈ సమస్యపై తమరు ఎన్నిసార్లు రెండు మండలాల తాహశీల్దార్లను సంప్రదించి నప్పటికీ సర్వే పూర్తయ్యాక చర్య తీసుకుంటాం అనే హామీతోనే విషయం నిలిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వారసత్వ భూములను 1బి, అడంగల్లో నమోదుచేసి, వెంటనే పట్టాదారు పాస్‌బుక్స్ జారీ చేస్తేనే తాము కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీలు, గిట్టుబాటు ధరల వంటి కీలక ప్రయోజనాలు పొందగలమని గిరిజన రైతులు పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా పంట కాల్వలు పూడికలు తీయకపోవడంతో కాల్వలు నిండుకోవడంతో పంటలు దెబ్బతినడంతో నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల నూతన పంట కాల్వ లను ఏర్పాటు చేయాలని కోరారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై బాపట్ల, చీరాల మండల తాహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపించి, గిరిజన రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కర్రెద్దుల ప్రసాద్, కర్రెద్దులసురేష్, రాగాల కోటేశ్వరరావు, బి. రామారావు, చిన్నపోతుల హరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ కుటుంబానికి అండగా జిల్లా పోలీస్ శాఖ

సూర్య ప్రతినిధి బాపట్ల



బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహించే క్లాస్-4 ఉద్యోగి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్. జాన్ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండగా ఉంటుం దని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో క్లాస్ – 4 వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. జాన్ (55 సంవత్సరాలు) 2025 నవంబర్ 28న గుండెపోటుతో మరణించారు. జిల్లా ఎస్పీ ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలి పారు. టి. జాన్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన టి. జాన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందనే భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.టి. జాన్ భౌతిక ఖాయాన్ని శనివారం గుంటూరు పట్టణంలోని బాప్టి నగర్‌లో ఆయన గృహం వద్ద ఉంచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్ ఆయన పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, అత్యవసర ఆర్థిక సహాయంగా లక్ష రూపాయల నగదును జాన్ భార్య అంజమ్మకు అందజేశారు.



## అయ్యప్ప భక్తులకు సద్భోజనం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశా యిపేట పంచాయతీ పరిధిలోని శ్రీ పార్వతీ సమేత రామ లింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో దేశాయిపేట గ్రామానికి చెందిన సుమారు వంద మంది అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా సద్ది, ప్రసాదాల పంపిణీ నిర్వహిం చారు.ఈ పుణ్యకార్యాన్ని బండ్ల బాపయ్య విద్యాసంస్థల రిటైర్డ్ ప్రిన్సిపల్, నీలకంఠపురం అనాధ వృద్ధాశ్రమం కన్వీనర్ సత్రం మల్లేశ్వర రావు, ఆయన ధర్మపత్ని మల్లే శ్వరి నిర్వహించారు. అయ్యప్ప మల్లికార్జున స్వామివారి వరల్లిని సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఏర్పాటు చేసిన ఈ సద్భోజనం భక్తి స్ఫూర్తిని పెంచి, పాల్గొన్న వారిలో ఆనందం నింపింది.సేవా భావంతో నిర్వహించిన కార్యక్రమం స్థానిక భక్తుల ప్రశంసలు పొందింది.

## విరమణ సన్మాన మహోత్సవంలో ఎరిక్షన్ బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురగాని సావిత్రి పదవి విరమణ సన్మాన మహోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా జరిగి ంది.పదవి విరమణసన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ సురగాని సావిత్రి ప్రిన్సిపాల్ గత 40 సంవత్స రాలుగా విద్యారంగానికి విశిష్ట సేవలందిం చారన్నారు. ఎంతోమంది విద్యార్థిని విద్యా ర్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ అధ్యాపకురాలిగా ప్రిన్సిపాల్‌గా మన్ననలు ఉంది నవంబర్ నెల 30వ తేదీన పదవి విరమణ చేస్తున్నారు. అన్నారు. సురగాని సావిత్రి ప్రిన్సిపాల్‌ను పూల మాలలతో శాలువలతో అధ్యాపకులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. దోర్నాల మండలానికి విద్యార్థిని విద్యార్థులకు చేసిన సేవలు మరవరానియని అన్నారు. కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ శ్రీనివాస చారి, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ లెక్చరర్ జయసింహ. కె.ఎల్లారా వులు మాట్లాడుతూ డిగ్రీ కాలేజీకి,విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినందున ఘనత ప్రిన్సిపాల్ సావిత్రికే దక్కిందన్నారు. అందరితో మంచిగా ఉండి, తెలియని విషయాలు మా అందరికీ తెలియజేసి అందరితో సన్నిహితంగా ఉంది అందరికీ మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి దోర్నాల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కేతి వెంకట మోహనమురళి, బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి, వల్లభనేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, వై.దాసయ్య, దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, తంగిరాల రామిరెడ్డి, జి.రమ ణారెడ్డి, కృష్ణ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో మెరిసిన మహాత్మా జ్యోతిబాపులే విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతిబాపులే పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా-సాంస్కృతిక పోటీ లలో ప్రతిభ చాటుతున్నారు. కడప జిల్లాలో డిసెంబర్ 7 నుంచి జరిగే 69వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ వాలీబాల్ పోటీ లకు విద్యార్థి కె. వినయ్ కుమార్ ఎంపికయ్యాడు. రోటరీ క్లబ్ ఒంగోలు ఆధ్వర్యంలో చీరాలలో నవంబర్ 28న జరి గిన చెస్ పోటీలలో ఈ పాఠశాల విద్యార్థులు మెరి శారు.అండర్-17 విభాగం: సంపత్ కుమార్ – ప్రథ మ స్థానంటి. జై కృష్ణ, ఎం. హేమంత్ – ద్వితీయ స్థానం, అం డర్-14 విభాగం: పి. దేవరాజు, పి. అనిల్ – ప్రథమ స్థాన ంకే. రఘు – ద్వితీయ స్థానం పొందారు.రఘు జనవరి 14, 2026న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిం చాడు. ప్రిన్సిపాల్ మహమ్మద్ నహిద, పీఈటీ కె. మమత విద్యా ర్థులను అభినందించి, మరింత రాణించాలని ప్రోత్సహించా రు.

## రైతుల ఆవేదన పట్టని కూటమి ప్రభుత్వం: అశోక్‌బాబు




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రైతులు ధాన్యం కొనుగోలు కాక రోడ్ల వెంబడి ఆరపోసుకుని అమ్ముకునేందుకు వెతలు పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకుండా పోయిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు విమర్శించారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు అటా హసంగా ప్రారంభం చిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరగటం లేదని ఎద్దేవా చేశారు, రైతు భరోసా కేంద్రాలకు దాన్యం తీసుకు వెళ్తుంటే అక్కడ ఉన్న సిబ్బంది రైతులకు ఏదో వంక చెప్పి తిరిగి వెనక్కి పంపుతు న్నారని కూటమి నేతల ధాన్యాన్ని మాత్రమే వారు సేకరిస్తున్నారు విమర్శించారు, సాధారణ రైతులు తమ పండించిన పంటలు అమ్ముకోవటానికి కూడా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు తమ పండించిన పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకే సజావుగా అమ్ముకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతు పక్షంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని అశోక్ బాబు హెచ్చరించారు.

## అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణశాఖ తెలిపిందని రైతులు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దారు శ్రావణ్ కుమార్ కోరారు. రైతులు వరి కోతలను మొక్కజొన్న కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మిరప సాగు చేసిన రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచనలను పాటించి తమ పంటలను కాపాడుకోవాలన్నారు. వరి మొక్కజొన్న పంటల కోతలను డిసెంబర్ 5 తర్వాత పెట్టుకోవాలన్నారు. భారీ వర్షాలు కురుస్తాయని నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కోరారు.

## తెలుగు పండిట్‌లకు స్టెప్ ఆఫ్ సౌకర్యం కల్పించాలి: ఎపిటీఎఫ్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తెలుగు పండిట్‌లు ప్రాథమిక అర్హతలు పదోన్నతి జీతాల సమస్యలు లేకుండా అందవలసిన స్టెప్ ఆఫ్ సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని ఖజానాశాఖ డైరెక్టర్ యన్.మోహనరావుకు ఎపిటీఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం కనిగిరి వచ్చిన ఖజానాశాఖ డైరెక్టర్ ను ఎపిటీఎఫ్ నాయకులు కలిసి తెలుగు పండిట్‌లకు రావలసిన స్టెప్ ఆఫ్ సౌకర్యం గురించి వివరించి సేవా ధ్రువపత్రాలు పదోన్నతులు పెన్షన్ ప్రయోజనాలకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందని తెలుగుపండిట్‌లకు డిఇఓ ఇచ్చిన సీనియారిటీ జాబితాను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని ఖజానాశాఖ డైరెక్టర్‌ను కోరగా పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు డైరెక్టర్ సూచించారు. ఎపిటీఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటీఎఫ్ జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, జి.రామకృష్ణ, యన్.గాంధీ, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# పేస్‌లో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజ్లలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతపై రెండు రోజులపాటు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఒంగోలు జి.భాస్కర్, కే.జయప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.భాస్కర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ వేగ పరిమితులు మద్యం సేవించి వాహనాన్ని నడపడం హెల్మెట్ లేకుండా నడపడం వల్ల అనర్థాలు రాంగ్ వే డ్రైవింగ్ అధిక వేగం ఓవర్టేకింగ్ లైసెన్స్ తీసుకొని తీసుకునే విధానాలు ఆక్సిడెంట్ జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎవరికి తెలియజేయాలి అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ




సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు బస్సులు ప్రయాణం చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించే విధానాలను, భద్రత పరికరాలు ఉపయోగించే విధానాలు అత్యవసర ద్వారా ఎప్పుడు ఎలాంటి సందర్భాల్లో తెరవాలని మాండేటరీ కాస్నరీ ఇన్ఫర్మేషన్ సీట్ బెల్ట్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడము ఇలాంటి అనేక విషయాలపై కూలంచంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా రెండు రోజులు పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కాలేజీ మేనేజ్మెంట్ గవర్నమెంట్ అధికారులు చెప్పిన విధంగా మేము అనుసరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీమద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, ఏవో ఎం.రమణ బాబు, ట్రాన్స్పోర్ట్ కళాశాల ఇన్చార్జిలు ఏకాంబరం రవీంద్ర, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సభను విజయవంతం చేశారు.

## కరాటీలో కొత్తపట్నం విద్యార్థికి బంగారు పతకం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం విద్యార్థి హై స్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి పురుని యోగేంద్ర రెడ్డి రాష్ట్రస్థాయి కరాటీ లో గెలుపొంది బంగారు పథకం సాధించినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 23, 24 తేదీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమండ్రిలో నిర్వహించే రాష్ట్ర స్థాయికి కరాటి పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పురిని యోగేందర్ రెడ్డి బంగారు పతకం సాధించాడు. త్వరలో జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుంది అన్నారు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు డి. సాయి, కిషోర్, ఫయాజ్, భాను, డెన్సన్ తదితరులు అభినందించారు.



## సమాజంలో మహిళలు జెండర్‌పై అవగాహన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్:సమాజంలో మహిళలు జెండర్‌పై అవగాహన కల్పించినట్లు వెలుగు ఏపీఎం బలగాని ప్రసాద్‌రావు అన్నారు. సమాజంలో మహిళలు జెండర్ పై అవగాహన కల్పించినట్లు వెలుగు ఏపీఎం బలగాని ప్రసాద్ రావు తెలిపారు. మండల సమాఖ్య పరిధిలో నయీ చేతన్ 4.0 కార్యక్రమంలో భాగంగా సమాజం మహిళలుకు జెండర్ అవగాహనపై ఆర్థిక సాధికారత, లింగ వివక్షత, లింగాదారీతి హింస, లైంగిక వేధింపులు, ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు ఇచ్చే ఉపాధి మార్గాలు గుర్తించి ఆర్థిక అభివృద్ధికి ఉన్న ఆటంకాలు అధిగమించుటలో ఏమి చేయాలి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలు, మార్కెటింగ్ సౌకర్యాలు, మొదలగు లివక్షపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఏపీఎం, సీసీలు, స్త్రీ నిధి మేనేజర్ పాల్గొన్నారు.

# కొండమంజులూరు హైస్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

పంగులూరు, మేజర్ న్యూస్: ఒకేషనల్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ ద్వారా పరిశీలించడం ద్వారా పూర్తి అవగాహన పొందుతారని కొండ మంజులూరు హెచ్‌ఎం ఐ అనిత అన్నారు. మండలంలోని కొండ మంజు లూరు శ్రీ రావుల జానకి రామయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైల్, ఆటోమోటివ్ కోర్సులలో ఒకేషనల్ విద్యనభ్యసిస్తున్న 9, 10వ తరగతి విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. అద్దంకిలోని శ్రీశిరిడీసాయి షాపింగ్‌మాల్, శివప్రియ ఆటోమోటివ్స్‌లను సందర్శిం చడం జరిగింది. రిటైల్ ట్రేడ్లో విద్యార్థులు బిల్లింగ్ సిస్టం,




బార్ కోడ్ స్కానింగ్, కస్టమర్స్‌తో డీల్ చేసే విధానం, క్యాషియర్ విధులు, సేల్స్ గురించి అవగాహన కల్పించారు. ఆటోమోటివ్ ట్రేడ్లో టూవీలర్ స్పేర్ పార్ట్‌ల గురించి, సేల్స్ గురించి, వెహికల్ రిజిస్ట్రేషన్ సర్వీస్ గురించి అర్థం చేసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా అంశాల గురించి చక్కగా వివరించిన శివప్రియ ఆటోమోటివ్స్ యజమాని బ్రహ్మయ్య, శ్రీ శిరిడి సాయి షాపింగ్ మాల్ యజమాని నాగసూరి వెంకట హనుమాన్ శివప్రసాద్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ అనిత, రిటైల్ ట్రైనర్ గంగాభవాని ప్రసాద్, ఆటోమోటివ్ ట్రైనర్ రవీంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు




## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ధర్నా

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: కార్మిక హక్కులను హరించే విదంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో శనివారం మండలంలోని ఉప్పుగుండూరు సచివాలయం వద్ద ధర్నా చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు జి.బసవపున్నయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాదించుకున్న 8 గంటల పని విదానాన్ని సాదించుకున్నారు అటువంటి హక్కులను హరించే విధంగా 12గంటలు పనిచేయాలని యాజమాన్యానికి అనుకూలంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. అనంతరం కార్మికుల హక్కులను హరించే విదంగా తీసుకు వచ్చిన జి ఓ ను దహనం చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనరు ఎన్.రామారావు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లపై పోరాటం చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తాయని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణమూర్తి, వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అధ్యక్షత వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఈ సమావేశంలో సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాటన్ శెట్టి హనుమంతరావు, భవన నిర్మాణరంగం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాన్ నాయుడు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ పట్ల సంతృప్తి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్:కస్తూరిబా బాలికల విద్యాలయంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ పట్ల సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం మండలంలోని మోటమర్రి గ్రామ పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థాలు రుచులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకం పనితీరు స్టాక్ రూమ్ నన్ను పరిశీలించడం జరిగింది. కేజీబీవీ ఆవరణలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఒక కోటి 20 లక్షల రూపాయలు భవనాన్ని పనుల వేగవంతం చేయాలని కాంట్రాక్టు సూచించారు. కేజీబీవీలో వసతులు,ఆహారం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ హేమలత కేజీబీవీ ఎస్ఓ మీరున్నీసా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు



చీమకుర్తి,మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించే ఆటల పోటీలలో భాగంగా శనివారం చీమకుర్తి మండలం బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ నందు మండల స్థాయి టీంల సెలక్షన్లను నిర్వహించడం జరిగింది 16 మందిని క్రికెట్ టీంకు 12 మందితోమహిళల త్రోబాల్ టీంను ఎంపిక చేయడం జరిగింది ఈ మండల స్థాయి క్రీడాకారులు డిసెంబర్ నెల 13, 14 తేదీలలో డివిజనల్ స్థాయిలో ఆడవలసి ఉంటుంది చీమకుర్తి మండల విద్యాశాఖ అధికారులు డీవీల్ నరసింహారావు మరియు శివాజీ నిర్వహించారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వైసిపి కోటి సంతకాల సేకరణ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణనను వ్యతిరేకీస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చీరాల వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ సూచనలతో వైఎస్ఆర్ సీపీ నాయకులు శనివారం సాయంత్రం వేటపాలెం మండలం కొత్తపేటలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దుకాణాల వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.. ప్రజల వద్ద నుండి సంత కాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేటకు చెందిన యు.రామ కృష్ణ శర్మ, చీరాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరపల్లి అబ్రహం, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ హుమాయున్ ఖబీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఆర్డివో గ్లోరియా



సూర్య ప్రతినిధి బాపట్ల : కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, బాపట్ల వారి ఆదేశముల మేరకు బాపట్ల జిల్లా, బాపట్ల మండలం లోని అడవి రెవెన్యూ గ్రామ పరిధిలో గల సూర్యలంక సముద్రతీరము నందు భారత వైమానిక దళం భూమి ఉపరితలం నుండి గాలిలోనికి గైడెడ్ ఆయుధాలు (ఎస్. ఏ. జి. డబ్ల్యూ) ప్రయోగ శిక్షణ మరియు పరీక్షించుట (లైవ్ ఫైరింగ్ ) కార్యక్రమములో భాగముగా తేది 01.12.2025 నుండి 05.12.2025 ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 22:00 గంటల వరకు భారత కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ (నేవీ శాఖ) ది సీవార్డ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ యాక్ట్, 1949 ప్రకారం నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి జారీ చేసి ఉన్నది. కావున ఈ సూర్యలంక సముద్ర తీరము దగ్గరలో నివాసము ఉన్న వారు సముద్ర తీరమునకు మరియు సూర్యలంక వైమానిక స్టేషన్ వైపు వెళ్ళవద్దని మరియు అదనంగా, ఫైరింగ్ పాయింట్ చుట్టూ 25 కి.మీ.ల గగనతలం నేల స్థాయి నుండి 10 కి.మీ ఎత్తు వరకు అసురక్షితంగా ఉంటుందని ఫైరింగ్ పాయింట్ల కో-ఆర్డినేట్లు వెళ్లరాదని తెలియపరుస్తూ హెచ్చరించడం జరిగింది.



## ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ తెలిపారు. శనివారం పేటేరు గ్రామంలోని రైతు సేవ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేయు విధానాన్ని ఆన్లైన్లో ద్వారా కొనుగోలు చేసే పోర్టల్ యొక్క పనితీరు గురించి పోర్టల్ లో పొందుపరిచిన అన్ని వివరాలు గురించి అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడారు ప్రతి రైతు తాను పండించిన పంటను రైతు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. మధ్యవర్తుల వారికి తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. రైతులక అవసరమైన బోలి సంచులు కూడా రైతు కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వాతావరణం వర్షం పడే అవకాశం ఉన్నందున టర్పాలిన్ పట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కమిషనర్ వెంట ఈ కార్యక్రమంలో డి.ఏం సివిల్ సప్లై శ్రీ లక్ష్మి ,ఆర్ డి ఓ రామ లక్ష్మి, డి ఎస్ ఓ బాషా, తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు , వ్యవసాయ అధికారి మహేష్ బాబు, ఇంచార్జ్ ఆర్ ఐ పెదలంక రాంబాబు, వి. ఏ . ఏ శివ కృష్ణ, సిబ్బంది తదితరులు రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్విత్వా తుఫాన్ వాయుగుండంగా ఏర్పడే అవకాశం ఉన్నందున స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ టి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని లోతట్టు తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్లు 8712622676, 7075417514కు ఫోన్ చేయవలసిందిగా ఆయన కోరారు.

# దిత్వాహ తుపానును అడ్డుకునేలా ప్రణాళిక

- గ్రామాల వారీగా రక్షణ చర్యలు
- సచివాలయ సిబ్బందికి స్పష్టమైన ఫీల్డ్ ఆదేశాలు
- డిసెంబర్ 5 వరకూ భారీ వర్షాల హెచ్చరిక ఒక్క క్షణం కూడా నిర్లక్ష్యం వద్దన్న తహసీల్దార్
- అన్నదాతలు జాగ్రత్త, పంట కోతలు వర్షాలు తగ్గేవరకూ నిలిపివేయాలి
- పామూరు తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు



పామూరు, మేజర్ న్యూస్: దిత్వా తుఫాన్ రాష్ట్రంపై విరుచుకుపడే దశలో ఉన్న నేపథ్యంలో తుఫాన్ వచ్చాక స్పందించడం కాదు రాకముందే కవచం అన్న నిర్ణయంతో పామూరు మండల తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు యుద్ధ ప్రణాళిక అమలు ప్రారంభించారు. వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికను తేలికగా తీసుకోకుండా అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ మండలం మొత్తం అత్యవసర అప్రమత్తత మోడ్‌లోకి మార్చేశారు. శనివారం నుంచే ముందస్తు చర్యలను ప్రాంభిస్తూ ప్రతి గ్రామం రక్షణ కంచెలోకి చేర్చే పద్ధతిలో ఆపరేషన్ ప్రారంభించారు. డిసెంబర్ 5 వరకు ఒక్క క్షణం కూడా నిర్లక్ష్యం అనుమతించబోమని తాహసిల్దార్ హెచ్చరిస్తూ సచివాలయ సిబ్బందిని పూర్తి ఫీల్డ్ డ్యూటీల్లోకి పంపారు. గ్రామాల వారీగా ప్రమాద ప్రాంతాల మ్యాపింగ్, నీరు నిలిచే పొలాలు, వరద ప్రభావిత హేబిటేషన్లు, విద్యుత్ ప్రమాద ప్రాంతాలు అన్నింటిపై తక్షణ రక్షణ చర్యలు వెంటనే అమలు అన్న ఫార్మాట్‌లో ఆదేశాల వర్షం కురిపించారు. వరుస వర్షాలు, బలమైన గాలులు వచ్చే అవకాశంలో రైతులు పంటలను వెంటనే కోయడంపై తొందరపడరాదని వాసుదేవ రావు స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తర్వాతే కోతలు చేపట్టాలని, పశువులను ఎత్తయిన ప్రదేశాల్లోకి తరలించి రాత్రివేళ పొలాలకు వెళ్లే అలవాటు పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. విద్యుత్, ఆరోగ్యం, జలాలు, రవాణా ఏ శాఖలో సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు సమన్వయం – పరిష్కారం అనే ఫార్ములాతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తినష్టం మూడు జీరోలు పామూరులో తప్పనిసరిగా సాధించాలనే లక్ష్యంతో తాహసిల్దార్ పనిచేస్తున్నారు. తుఫాన్ అత్యధిక ప్రభావం పామూరు మండలంపై పడే అవకాశముందని సూచనలు రావడంతో తాహసిల్దార్ ఆర్. వాసుదేవరావు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క తప్పిదం ప్రాణాంతకమవుతుందని స్పష్టం చేస్తూ సచివాలయ సిబ్బంది, శాఖల అధికారులకు 24 గంటల పహారా విధానంలో పనిచేయాలంటూ కఠిన ఆదేశాలు జారీ చేశారు. పగలు,రాత్రి తేడా లేకుండా ప్రజలకు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా ఆపరేషన్ మోడ్‌లో పనిచేయాలని స్పష్టం చేశారు. మొంథా తుఫాన్ సమయంలో పామూరును ఎలా కాపాడామో గుర్తుంచుకోండి దిత్వా ముందు కూడా అదే ఆత్మవిశ్వాసం కావాలి అదే అత్యవసర స్ఫూర్తి కావాలి అంటూ తహసిల్దార్ వాసుదేవరావు సిబ్బందిని ఉత్సాహపరిచారు. దిత్వా తుఫాన్‌కు ముందుగానే రక్షణ గోడ కట్టే యుద్ధ ప్రణాళికతో పామూరు సన్నద్ధమై ఉండగా ప్రజల భద్రత కోసం తాహసిల్దార్ ఆర్. వాసుదేవరావు స్వయంగా పర్యవేక్షణలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



పామూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ నాయకులు, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మండల మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి స్పష్టం చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మం డలంలోని అను మునిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాశీనాయన అన్నదాన సేవాసత్రం ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కాలుష్య ముప్పుతో వణికిపోతున్న ఈ సమయంలో పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ టిడిపి నాయకుడు దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

## కోడూరి శేష బ్రహ్మాచారికి ఘన సత్కారం



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి శేష బ్రహ్మచారి మార్టూరు పర్యటన సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో మార్టూరు మండల విశ్వబ్రాహ్మణులందరూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేష బ్రహ్మచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ద్వారా మీకు సహాయం అందించడానికి ప్రయత్నం చేస్తానని అలాగే మీరందరూ అడుగుతున్న కమిటీ హాల్ గురించి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి మార్టూరులో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మార్టూరు విశ్వబ్రాహ్మణ అందరూ కోడూరి శేష బ్రహ్మచారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కదలి జగదీష్ ట్రెజరర్ మచ్చా సుధాకర్, కొండిపర్తి నాగు, కొండముది రఘుబాబు, యూత్ నాయకుడు కొండిపర్తి వినయ్, ఉండవల్లి కృష్ణమూర్తి, నవులూరి మల్లికార్జున, మచ్చా శేషాచారి, గుంటుపల్లి చందు సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి సాహితీ కౌముది సభ్యుల విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానానికి నైవేద్యం, అన్నప్రసాదాల ఏర్పాటు కోసం అవసరమైన సామగ్రిని సాహితీకౌముది సంస్థ సభ్యులు అంకితభావంతో విరాళంగా అందచేశారు. సాహితీ కౌముది సంస్థ సభ్యులు వారణాసి రఘురామశర్మ స్వామి వారి నైవేద్య ప్రసాదం తయారి కోసం 15 వేల రూపాయల విలువ చేసే ఇత్తడి పాత్రలను, చప్పిడి వీరయ్య 10 వేల రూపాయల విలువ గల కూర బక్కెట్లు, 150 స్టీల్ గ్లాసులు, జగ్గులు వాటర్ పైపులను విరాళంగా అందించారు. దేవాలయ కార్యకలా పాలకు అవసరమైన ఈ వస్తు సామాగ్రిని సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, కమీటీ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, నూతి ప్రసాదు, మద్దా ఆంజనే యులు స్వీకరించి దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాహితీకౌముది అధ్యక్షులు శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, అన్నప్ర సాదాల నిర్వహణలో ఇలాంటి సేవా కార్యాలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు.



## లక్ష్మి నరసింహస్వామి పల్లకీ సేవ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణం లోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం శ్రీ నారసింహ స్వామి వారికి పల్లకి సేవాకార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి పూజలు నిర్వహించి భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు కంబాలదిన్నె శ్రీనివాసులు, బచ్చలి భాస్కర్, తాళ్లూరి చంగాలయ్య, రఘురామిరెడ్డి, వెంకటప్పారెడ్డి, పాల్వాది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేయగా వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ప్రజలు తమకు ఎటువంటి సమస్యలు ఉన్న టీడీపీ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజాదర్బార్' తనకు తెలియచేయవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు.